# విశాల భారతి

తెలుగు దినపత్రిక

24-06-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 170


## మెట్రోకు కేంద్రం
# గ్రీన్ సిగ్నల్



- మెట్రో విస్తరణ, స్వాధీనంపై కేంద్రంతో సీఎం రేవంత్ చర్చలు సఫలం
- ఫేజ్-1 టేకోవర్, ఫేజ్-2 విస్తరణలో ఆర్థిక అడ్డంకుల తొలగింపు
- వాల్యుయేషన్, ఫైనాన్షియల్ లెక్కల అధ్యయనం కోసం నియామకం
- పనుల్లో ఆలస్యం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రత్యేక అధికారుల ఏర్పాటు
- కన్సల్టెంట్ రిపోర్ట్ బట్టే టెండర్లు, తదుపరి నిర్ణయాలు
- జూన్ 2026 నాటికి మెట్రో పనులపై పూర్తి స్పష్టత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరం గ్లోబల్ ఐటీ హబ్‌గా ఎంత స్పీడ్‌గా దూసుకుపోతుందో ఇక్కడి యూత్‌కు టెక్నాలజీ ప్రొఫెషనల్స్‌కు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ ముఖ్యంగా మెట్రో రైలు వ్యవస్థ అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ 1 ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడం దాంతో పాటే ఫేజ్ 2 విస్తరణ పనులను పరుగులు పెట్టించడం పట్ల అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ఫోకస్ పెట్టాయి. ఇందులో భాగంగా ఢిల్లీ వేదికగా కేంద్ర మంత్రులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య జరిగిన ఉన్నతస్థాయి చర్చలు సూపర్ సక్సెస్ అయ్యాయి. నగర ప్రయాణికుల డైలీ కష్టాలను తీర్చడంతో పాటు విశ్వనగరంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచే లక్ష్యంతో ఈ 2 ప్రాజెక్టుల విషయంలో ఉన్న రకరకాల ఆటంకాలను తొలగించేందుకు వరుసగా 2 రోజుల పాటు ఢిల్లీలో చాలా కీలక సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా ఫేజ్ 1 కింద ఇప్పటికే సుమారు 69 కిలోమీటర్ల మేర నడుస్తున్న మెట్రో లైన్లను ప్రభుత్వం టేకోవర్ చేయడం వెనుక భారీ ఆర్థిక కసరత్తు దాగి ఉంది. ఈ మెగా ప్రాజెక్టుల అడ్డంకులను ఛేదించే దిశగా మొదటి రోజు సోమవారం 22వ తేదీ రాత్రి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మిగతా 2లో..

## ఢిల్లీలో రేవంత్, కిషన్ రెడ్డి నాటకాలు

- రేవంత్, కిషన్ రెడ్డిల డ్యూయల్ రోల్స్
- ఇద్దరూ కలిసి మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారు
- 250 ఎకరాల మెట్రో ల్యాండ్స్ రేవంత్ బంధువులకు
- ఎల్ అండ్ టి రూ.14 వేల కోట్ల భారం ప్రజలపై
- అప్పుల సర్దుబాటు వెనుక వేల కోట్ల కమీషన్లు
- మెట్రో పట్టాలెక్కాలంటే కేసీఆర్ సీఎం కావాలి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆడుతున్న పొలిటికల్ డ్రామాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శేరిలింగంపల్లిలో జూన్ 23న జరిగిన పార్టీ మీటింగ్ లో ఆయన ఈరోజు మాట్లాడుతూ ఈ ఇద్దరు నేతలు కలిసి హైదరాబాద్ మెట్రో విషయంలో పెద్ద స్కెచ్ వేశారని ఆరోపించారు. రేవంత్ ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని ఏదో పెద్ద సాయం అడిగినట్లుగా బిల్డప్ ఇస్తుంటే కిషన్ రెడ్డి కూడా రాష్ట్రానికి ఏదో భారీ ప్రాజెక్టులు తెస్తున్నట్లుగా యాక్టింగ్ చేస్తున్నారని విమర్శించారు. ఈ ఇద్దరూ కలిసి పబ్లిక్ మిగతా 2లో..

## చెప్పేది ఇందిరమ్మ రాజ్యం..
## చేసేది హిట్లర్ రాజ్యం



- పేదల ఇళ్ల కూల్చివేతలను హిట్లర్ పాలనగా అభివర్ణించారు
- పేదలకు పట్టాలివ్వక బలవంతంగా భూములను లాక్కోవడం దారుణం
- ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- జర్నలిస్టుల స్థలాల కోసం పోరాడతామని హెచ్చరిక
- కూల్చివేతలు ఆపకపోతే తీవ్ర నిరసనలు తప్పవు
- బాధితులకు అండగా ఉండి ఆస్తులను కాపాడే వరకు పోరాటం

03



## సీఎం రేవంత్‌కు ఏకంగా ఐదు క్యాంప్ ఆఫీసులు

- సచివాలయం, ఇల్లు సహా ఐదు చోట్ల కార్యాలయాలు
- మీటింగ్ ఎక్కడో తెలియక అధికారుల పరుగులాట
- సచివాలయంలో సీఎం ఛాంబర్ వద్దకు
- సామాన్యులకు అనుమతి నిరాకరణ
- కేసీఆర్ దారిలోనే వెళ్తున్నారంటూ పార్టీ నేతల్లోనే అసంతృప్తి
- అందరికీ అందుబాటులో ఉండేలా ఒకే ఆఫీస్ ఉండాలని డిమాండ్

# సార్ ఎక్కడో..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీసుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ఎవరైనా సీఎం కాగానే సచివాలయం నుంచి పాలన సాగిస్తారు. తమ సౌలభ్యం కోసం ఒకటి లేదా రెండు క్యాంప్ ఆఫీసులు పెట్టుకుంటారు. చాలా మంది సీఎంలు తమ సొంత ఇంటినే క్యాంప్ ఆఫీస్‌గా వాడుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ రేవంత్ రెడ్డి ఏకంగా ఐదు వేర్వేరు క్యాంపు కార్యాలయాలు సెట్ చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 2023 డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలపై ఫోకస్ పెట్టిన రాజకీయ విశ్లేషకులు ఈ స్థాయిలో ఆఫీసులు అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రధానమంత్రి మోదీకి సైతం న్యూఢిల్లీలో కేవలం రెండు అధికారిక స్థావరాలు మాత్రమే ఉన్నాయి. ఒకటేమో అధికారిక నివాసం కాగా మరొకటి అధికారిక కార్యాలయం. అలాంటిది తెలంగాణ సీఎం ఏకంగా ఐదు ఆఫీసులు మెయింటైన్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పరిపాలనను సింపుల్‌గా మారుస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా ఆఫీసుల సంఖ్యను భారీగా పెంచుకుంటూ పోవడం సీనియర్ అధికారులకు కూడా కొంత విస్మయం కలిగిస్తోంది అని కచ్చితంగా చెప్పక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న ఐదు ఆఫీసుల చిరునామాలు చూస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. మిగతా 2లో..





## పగటి పూట ఎండలు..
# రాత్రి వర్షాలు

- 40C చేరువలో ఎండలు, ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఉక్కపోత
- అకస్మాత్తుగా కురిసిన మోస్తరు వర్షం
- ఆర్‌సీపురంలో 114.5 మి.మీ భారీ వర్షపాతం
- వర్షం తర్వాత మళ్లీ పెరిగిన ఎండ తీవ్రత
- రాబోయే 24 గంటల్లో ఉరుములతో కూడిన జల్లుల సూచన
- వాతావరణ మార్పులతో ఆరోగ్య జాగ్రత్తలు అవసరం

03



## రాజేంద్ర ప్రసాద్,
## మురళీ మోహన్‌కు పద్మ శ్రీ

- 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డుల ప్రదానం
- మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌లకు పద్మ శ్రీ
- మాధవన్, పోకిలా లెక్తిపికి పద్మ శ్రీ అందజేత
- మరణానంతరం, శిబూ సోరెన్‌కు పద్మ భూషణ్
- ప్రధాని మోదీ, అమిత్ షా పాల్గొన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశ రాజధానిలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా సాగుతోంది. రెండో విడతలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భారతీయ కళా, సామాజిక, వైద్య రంగాల్లో విశేష కృషి చేసిన మహనీయుల కీర్తిని దశదిశలా చాటింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా రంగంలోకి దిగి దేశ అత్యున్నత పౌర పురస్కారాలను గ్రహీతలకు అందజేశారు. దశాబ్దాలుగా తమ రంగాల్లో అలుపెరగని కృషి చేస్తూ, సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన ప్రతిభావంతులు ఈ పురస్కారాలను అందుకోవడంతో రాష్ట్రపతి భవన ప్రాంగణం గౌరవప్రదమైన వాతావరణంతో కళకళలాడింది. మిగతా 3లో..



## తెలంగాణ కొత్త సీఎస్‌గా
## సంజయ్ జాజు?

- సీఎస్‌గా సీనియర్ ఐఏఎస్ సంజయ్ జాజు ఖరారు
- కేంద్ర, రాష్ట్రాల్లో అపార పరిపాలనా అనుభవం
- ఢిల్లీలో పట్టుతో నిధుల సాధనలో కీలకం
- 'మీసేవ' వంటి డిజిటల్ విప్లవ రూపశిల్పి
- 2028 వరకు పదవీకాలంతో పరిపాలనలో స్థిరత్వం

02

## వరి కొనుగోలు లక్ష్యం భారీగా పెంచాలి

- కొనుగోలు లక్ష్యాన్ని 54.50 లక్షల టన్నులకు పెంపు
- మిల్లింగ్ కోసం గడువును 60-120 రోజులు పెంపు
- పామాయిల్ దిగుమతి సుంకం 44శాతానికి పెంచాలని విజ్ఞప్తి
- 10 లక్షల ఎకరాల్లో సాగు విస్తరణకు ప్రణాళిక
- ఎంఎస్పీ అమలు, సకాలంలో యూరియా సరఫరాకు కోరిక
- కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ పనుల వేగవంతం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రైతాంగ ప్రయోజనాలే ఏకైక ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సాగు రంగాన్ని లాభసాటిగా మార్చడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మౌలిక వసతులను బలోపేతం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత రబీ సీజన్ వరి కొనుగోళ్లు, రాష్ట్రంలోని పామాయిల్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తులు చేశారు. మిగతా 3లో..



03

## అవినీతికి అడ్డాగా
## ఎక్సైజ్ శాఖ

- నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్పీ మల్లారెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు
- రూ. 3 కోట్ల పైగా అక్రమాస్తులు గుర్తించినట్లు ప్రాథమిక అంచనా
- 4 ఇళ్లు, వాణిజ్య సముదాయం, ప్లాట్లు, 10 ఎకరాల భూమి స్వాధీనం
- రూ. 3.31 లక్షల నగదు, రూ. 50 లక్షల బ్యాంక్ డిపాజిట్లు గుర్తింపు
- మల్లారెడ్డిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలింపు

# చెప్పేది ఇందిరమ్మ రాజ్యం..
# చేసేది హిట్లర్ రాజ్యం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు భూములు పంచుతుందని, కానీ ఈ సర్కారు మాత్రం పేదల నుంచి బలవంతంగా భూములు లాక్కుంటోందని ఆయన ధ్వజమెత్తారు. చెప్పేదేమో ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెబుతూ, చేసే పనులేమో హిట్లర్ పాలనను తలపిస్తున్నాయని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం సర్వే నంబర్ 218లో తమ ప్లాట్లు కోల్పోతున్న బాధితులు మంగళవారం హరీశ్‌రావును కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. బాధిత కుటుంబాల కన్నీటి గాథ విన్న ఆయన, ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరుగుతూ కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని, ఆశ్రయం కల్పించాలని ఆయన గుర్తు చేశారు. తెలిసో తెలియకో పేదలు చిన్నపాటి కబ్జా చేసినా వారికి పట్టాలిచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం, నేడు రక్షించే స్థానంలో ఉండి భక్షకుడిగా మారుతోందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో రెవెన్యూ మంత్రి ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా ఉండి ఇళ్ల స్థలాలు పంచాలి, పట్టాలు ఇవ్వాలి, జీవో 59 కింద క్రమబద్ధీకరించాలి. కానీ ఖమ్మం జిల్లా దురదృష్టమో ఏమో కానీ, ఇక్కడ అంతా రివర్స్ అవుతోందని ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగుమట్ల ఉదంతం నుంచి ఈ సర్కారు ఇంకా బుద్ధి తెచ్చుకోలేదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెలుగుమట్లలో పేదల జోలికి వెళ్ళినప్పుడు రాష్ట్రమంతా కాంగ్రెస్ ప్రభుత్వ పరువు మంటగలిసిందని, దానికి ఇంకా సోయి రాలేదా అని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు, స్థలాలు ఇచ్చిందని, కరెంటు పోల్స్, నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి ప్లాట్లకు నెంబర్లు కూడా కేటాయించిందని వివరించారు. చేతనైతే ఇళ్లు కట్టించి సాయం చేయాలి, అసంపూర్తిగా ఉంటే పూర్తి చేయాలి. అలా కాకుండా ఇళ్లు లాక్కునే పరిస్థితి చాలా దారుణమని, ఈ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకుల దగ్గర, పేదల దగ్గర భూములు లాక్కోద్దని తాను కలెక్టర్‌కు గట్టిగా చెప్పానని ఆయన తెలిపారు. రాత్రికి రాత్రి జేసీబీలు తెచ్చి ఇళ్లు కూలగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇళ్లు కట్టే ప్రభుత్వం కాదని, కూల్చే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కూలగొడుతుంటే, ఇక్కడ పొంగులేటి జేసీబీలు పెట్టి



ఇళ్లు కూలగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసం చూస్తుంటే ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో అర్థమవుతోందని పేర్కొన్నారు. పేదల బతుకులు చిన్నాభిన్నం చేస్తూ అధికార మదంతో విర్రవీగుతున్నారని ఆయన మండిపడ్డారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేసీఆర్ ప్రభుత్వం ఇస్తే, ఇప్పుడు వాటిని కూడా ఆక్రమించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పట్లో కేసీఆర్ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుని జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చారని, వాటిని కూడా కాజేయడం నీచమని వ్యాఖ్యానించారు. తక్షణమే ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే జర్నలిస్టులకు తామే పొజిషన్ ఇప్పిస్తామని, వారితో కలిసి వెళ్లి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండని, జర్నలిస్టుల హక్కుల కోసం తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం, అక్కడ లేని ఇబ్బంది ఖమ్మంలో ఎందుకుందని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన జీవో వల్ల ఎక్కడ ఇబ్బంది వస్తుందో, అసలు ఏమి అడ్డంకి ఉందో రెవెన్యూ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఇచ్చినట్లే అదే చట్టం ప్రకారం ఖమ్మంలో కూడా ఇవ్వొచ్చు కదా అని ఆయన నిలదీశారు. కేవలం అపవాదులు సృష్టించి పథకాల అమలును అడ్డుకోవడం కాంగ్రెస్ సర్కారుకు అలవాటైపోయిందని దుయ్యబట్టారు. రాజకీయ కక్షలతో పేదలకు అందాల్సిన ప్రయోజనాలను నిలిపివేయడం సరికాదని ఆయన హితవు పలికారు. రఘునాథపాలెంలో కూడా వెలుగుమట్ల తరహాలో పేదల ఇళ్లు కూల్చాలనుకోవడం పిచ్చి ఆలోచన అని హెచ్చరించారు. నేషనల్ హైవే, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో ఇప్పటికే కొన్ని ప్లాట్లు లాక్కున్నారని, మిగిలిన వాటిని కూడా ఎందుకు గుంజుకుంటున్నారని ప్రశ్నించారు. పేదలు హైవే పక్కన ఇల్లు కట్టుకుంటే ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆ స్థలం విలువ పెరిగింది కాబట్టి గరీబోళ్ల దగ్గర లాక్కోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు కేసీఆర్ ఇచ్చిన స్థలాలకు పేదలను ఓనర్లను చేయాలే తప్ప, వారిని రోడ్డున పడేయడం తగదని సూచించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను విరమించుకోకపోతే మరో వెలుగుమట్ల ఘటన పునరావృతం చేస్తామని హెచ్చరించారు. ప్రశ్నించే గొంతుకలను బెదిరిస్తూ అణచివేయాలని చూడటం రేవంత్ ప్రభుత్వానికి తగదని హరీశ్‌రావు హెచ్చరించారు. ప్రభుత్వ పాలనలో రెండున్నర ఏళ్లు పూర్తయ్యాయని, కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందని గుర్తు చేశారు. పేదల ఉసురు పోసుకోవద్దని, పేదలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ప్రైవేటు ఆస్పత్రులు, కాలేజీలు మూతపడే పరిస్థితి కల్పించి, ప్రజల ఆరోగ్యం, విద్యావకాశాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నాం కదా అని ప్రజల ఆస్తులను లాక్కుంటే చరిత్ర క్షమించదని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన భూములను తిరిగి వారికి అప్పగించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన భరోసా ఇచ్చారు. నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడతారని, ప్రజాస్వామ్యబద్ధంగానే ఈ అన్యాయాన్ని ఎండగడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, పేదలపై కక్ష సాధింపు చర్యలు ఆపాలని కోరారు. లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చివరగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పేదల సంక్షేమాన్ని విస్మరించవద్దని హరీశ్‌రావు కోరారు. ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రతీకారాలే లక్ష్యంగా పనిచేయడం ఏ ప్రభుత్వానికి మంచిది కాదని చెప్పారు. అభివృద్ధి పథకాలను పక్కన పెట్టి కూల్చివేతలతో కాలక్షేపం చేయడం మానుకోవాలని సూచించారు. అధికారులు కూడా చట్టాన్ని గౌరవించి, పేదల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. అక్రమాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజాధనం, ప్రభుత్వ భూములు పేదల కోసమేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

# రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌కు పద్మ శ్రీ

**మొదటిపేజీ తరువాయి**




ఈ ఘట్టం చరిత్రలో నిలిచిపోయేలా అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ గడ్డపై జన్మించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి పద్మ భూషణ్ అవార్డు దక్కడం గర్వకారణం. వైద్య రంగంలో ఆయన చేసిన కృషి, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటంలో చూపే అంకితభావం ఈ పురస్కారం ద్వారా మరోసారి ప్రపంచానికి తెలిసింది. అలాగే మన తెలుగు సినీ పరిశ్రమకు చెందిన సీనియర్ నటులు మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌లకు పద్మ శ్రీ పురస్కారాలు లభించాయి. దశాబ్దాల సినీ ప్రయాణంలో తమ నటనతో, సామాజిక సేవలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఈ ఇద్దరు దిగ్గజాలకు దక్కిన ఈ గౌరవం యావత్ తెలుగు జాతికి గర్వకారణంగా మారింది. సినీ ప్రపంచం నుండి మరో విశిష్ట వ్యక్తి, అద్భుత నటుడు మమ్ముట్టికి పద్మ భూషణ్ లభించింది. ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు, నటనలో చూపించే పరిణతి అసాధారణం. క్రీడా ప్రపంచం గర్వించదగ్గ టెన్నిస్ లెజెండ్ విజయ్ అమృతరాజ్‌కు పద్మ భూషణ్ పురస్కారం దక్కింది. తనదైన ఆటతో భారత్ పేరును ప్రపంచ పటంలో నిలబెట్టిన ఆయనను ఈ అవార్డు వరించడం సముచితంగా నిలిచింది. సంగీత ప్రపంచంలో తన మధుర గాత్రంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న గాయని అల్కా యాగ్నిక్‌కు పద్మ భూషణ్ దక్కడం ఆమె శ్రమకు దక్కిన గుర్తింపుగా భావించవచ్చు. యువతకు స్ఫూర్తినిచ్చే మరో ప్రముఖ నటుడు ఆర్.మాధవన్‌కు పద్మ శ్రీ పురస్కారం లభించింది. భిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా, సామాజిక స్పృహతో పనిచేసే మాధవన్‌కు ఈ అవార్డు దక్కడం విశేషం. జానపద కళల వైభవాన్ని చాటిచెప్పే ఫోక్ సింగర్ పోకిలా లెక్తిపికి కూడా పద్మ శ్రీ దక్కడం కళా ప్రపంచానికి అందిన అరుదైన గౌరవం. ఆయా ప్రాంతీయ కళలను కాపాడటంలో వీరు చేస్తున్న కృషి సమాజానికి ఎంతో అవసరం. నిశ్శబ్దంగా తమ పనిని చేసుకుంటూ వెళ్లే కళాకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించడం అభినందనీయమైన విషయం. జార్ఖండ్ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన జేఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్‌కు మరణానంతరం పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన సతీమణి రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న సందర్భం ఎంతో భావోద్వేగంగా సాగింది. గిరిజన హక్కుల కోసం, జార్ఖండ్ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని దేశం ఈ వేదిక ద్వారా మరోసారి స్మరించుకుంది. ఆయన పట్ల దేశానికి ఉన్న గౌరవాన్ని ఈ పురస్కారం సముచితంగా చాటిచెప్పింది. ఏరువాక సాగించిన నాయకుడికి దక్కిన ఈ నివాళి అందరికీ గుర్తుండిపోతుంది. ఈ పురస్కార వేడుకలో మొత్తం 65 మంది విశిష్ట వ్యక్తులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాలను స్వీకరించారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన వీరందరినీ ఒకే వేదికపై చూడటం ఒక అరుదైన అనుభూతి. ఎంపికైన వారిలో సామాన్యుల నుండి అసామాన్యుల వరకు అందరూ ఉండటం ఈ వేడుకకు ప్రత్యేకతను తెచ్చింది. పురస్కార గ్రహీతల కుటుంబ సభ్యులు, ఆత్మీయులు ఈ వేడుకలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ప్రతిభ ఎక్కడ ఉన్నా అది గుర్తింపు పొందుతుందనడానికి ఈ పురస్కారాలే నిదర్శనంగా నిలిచాయి. వేడుకలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో రాష్ట్రపతి భవనంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. పద్మ అవార్డు గ్రహీతలతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడి, వారిని అభినందించడం విశేషం. ప్రతి ఒక్కరి కృషిని ఆయన అభినందించడం గ్రహీతలకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు వేడుకలో పాల్గొని పురస్కార గ్రహీతల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. దేశాభివృద్ధిలో ఇలాంటి గొప్ప వ్యక్తుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా స్పష్టమైంది. రాష్ట్రపతి భవనం ఆవరణలో పద్మ అవార్డుల ప్రదానం జరుగుతున్న తీరు చూస్తుంటే, దేశ సంస్కృతి, కళలు ఎంతటి గొప్పవో అర్థమవుతోంది. వైద్యం, విద్య, క్రీడలు, సినీ రంగాలు ఇలా ప్రతి రంగంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారందరూ ఒకే చోట చేరడం వల్ల వేదిక కళాత్మకంగా మారింది. దేశభక్తి ఉట్టిపడేలా సాగిన ఈ కార్యక్రమం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. మన దేశంలోని వైవిధ్యాన్ని, ప్రతిభను ప్రపంచానికి చూపించే గొప్ప అవకాశం ఈ పద్మ పురస్కారాలు కల్పిస్తున్నాయి. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరి ముఖాల్లోనూ ఒక అద్భుతమైన సంతృప్తి కనిపించింది. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వైద్యులు, శాస్త్రవేత్తలు, కళాకారులు తమ పనిని నిరంతరాయంగా సాగించడం వల్లే ఈ గుర్తింపు దక్కింది. పద్మ పురస్కారాలు కేవలం అవార్డులు మాత్రమే కావు, అవి దేశం తమ బిడ్డలను గౌరవించుకునే పద్ధతులు. ఈ పురస్కారాల ద్వారా దేశం తనలోని మేధస్సును, సృజనాత్మకతను సగర్వంగా ప్రదర్శించుకుంటోంది. రాబోయే కాలంలో మరిన్ని రంగాల్లో అత్యున్నత ప్రతిభను చాటే వారికి ఇవి ఒక దారిచూపుగా మారుతాయి. ప్రతి రంగంలోనూ యువత కొత్త పుంతలు తొక్కేందుకు ఇటువంటి గుర్తింపులు ఒక ఇంధనంగా పనిచేస్తాయని చెప్పడంలో సందేహం లేదు. పద్మ అవార్డుల ప్రదానోత్సవం ముగిసినప్పటికీ, ఆ గ్రహీతల ప్రయాణం, వారి అంకితభావం దేశానికి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. సామాజిక బాధ్యతతో పనిచేసే వారికి, కళలను బతికించే వారికి, ప్రజల కోసం పాటుపడే వారికి ఇటువంటి గుర్తింపులు ఎంతో అవసరం. దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో పెంచిన వారందరికీ ఇలాంటి పురస్కారాలు దక్కడం మన అందరి ఆనందం. తెలంగాణ గడ్డపై నుండి డాక్టర్ నోరి దత్తాత్రేయుడు వంటి వారు పద్మ భూషణ్ అందుకోవడం మన ప్రాంత కీర్తిని దశదిశలా వ్యాపింపజేసింది. భవిష్యత్తులో మన దేశం నుండి ఇలాంటి ప్రతిభావంతులు ఇంకా ఎందరో రావాలని ఆకాంక్షిద్దాం.

# వరి కొనుగోలు లక్ష్యం భారీగా పెంచాలి

**మొదటిపేజీ తరువాయి**



రైతుల ప్రయోజనాలను కాపాడే క్రమంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూనే, అవసరమైన చోట పట్టువీడకుండా డిమాండ్లను వినిపిస్తున్నారు. రాష్ట్ర రైతాంగపు అవసరాలను తీర్చే క్రమంలో కేంద్రం సానుకూలంగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంకల్పించారు. ఇందులో భాగంగానే కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ఆయన ఒక ముఖ్యమైన లేఖ రాశారు. ప్రస్తుత రబీ 202526 సీజన్‌కు సంబంధించి తెలంగాణ నుంచి వరి కొనుగోలు లక్ష్యాన్ని ఇప్పుడున్న 35 లక్షల టన్నుల నుంచి ఏకంగా 54.50 లక్షల టన్నులకు పెంచాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. రైతుల కష్టానికి తగ్గ ఫలితం దక్కాలంటే కేంద్రం నిర్ణయించిన కొనుగోలు పరిమితులు సవరించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ఈ మేరకు కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరి కొనుగోలుతో పాటు మిల్లింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా సీఎంఆర్ గడువులను మరో 60 నుంచి 120 రోజుల పాటు పొడిగించాలని కేంద్రానికి మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలు, రవాణా ఇబ్బందుల వల్ల మిల్లింగ్ ప్రక్రియలో జాప్యం జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా, గడువు పొడిగింపు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి కాకపోతే మిల్లులపై భారం పడుతుందని, ఇది చివరకు రైతులపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. కేంద్రం ఈ విషయంలో చొరవ చూపాలని, రాష్ట్ర విజ్ఞప్తిని వెంటనే ఆమోదించాలని ఆయన లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలో పామాయిల్ సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి పలు కీలక ప్రతిపాదనలు చేశారు. దేశీయంగా మన రైతులకు గిట్టుబాటు ధర లభించాలంటే విదేశాల నుంచి వచ్చే క్రూడ్ పామాయిల్ దిగుమతులపై పన్నును 44 శాతానికి పెంచాలని ఆయన కేంద్రాన్ని కోరారు. విదేశీ పామాయిల్ దిగుమతుల వల్ల స్థానిక మార్కెట్లో ధరలు పడిపోయి రైతులు నష్టపోతున్నారని, పన్ను పెంపు ద్వారా స్థానిక ఉత్పత్తికి మంచి డిమాండ్ ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం దిగుమతి సుంకాల విషయంలో కఠినంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ పామాయిల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సుమారు 10 లక్షల ఎకరాల్లో సాగు విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు రూపొందించింది. రాబోయే కాలంలో పామాయిల్ సాగును ప్రధాన పంటగా ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీనికి తోడు రైతులకు కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు జరపాలని, సకాలంలో యూరియా సరఫరా చేయాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల కోరారు. ఎరువుల సరఫరాలో జాప్యం జరిగితే సాగుపై ప్రతికూల ప్రభావం ఉంటుందని, అందుకే ముందుగానే సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అటు రైతులకు, ఇటు పారిశ్రామిక రంగానికి పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల వాణిజ్యపరంగా జిల్లా అభివృద్ధి చెందడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును వేగవంతం చేస్తే స్థానిక ప్రజల చిరకాల స్వప్నం నెరవేరడంతో పాటు రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆశిస్తున్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ పారదర్శకంగా జరగాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎరువుల విషయంలో రైతులు ఇబ్బందులు పడకూడదని, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించింది. కేంద్రం నుంచి సరఫరా అయ్యే ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కొరత రాకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచడం ద్వారా పంట దిగుబడిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. ఏ ఒక్క రైతుకు కూడా ఎరువుల కొరత రాకుండా ఉండేలా పటిష్టమైన యంత్రాంగం పనిచేస్తోంది. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు, పండిన పంటలకు తగిన ధరలు లభించేలా చూసేందుకు ప్రత్యేక మార్కెటింగ్ కమిటీలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా తమ పంటలను మార్కెట్ యార్డుల్లో అమ్ముకునేలా అవగాహన కల్పిస్తున్నారు. కనీస మద్దతు ధరల విషయంలో కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, రైతులకిష్టమైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం ఒత్తిడి పెంచుతోంది. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పాలన సాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# పగటి పూట ఎండలు.. రాత్రి వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతూనే ఉన్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కుకు చేరువలో నమోదవుతూ జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాత్రివేళల్లో మాత్రం అడపాదడపా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తూ వాతావరణంలో స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి. ఉదయం 9 గంటల వరకు స్వల్ప చల్లదనం ఉన్నప్పటికీ, 10 గంటలు దాటిన తర్వాత సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. వడగాల్పుల తీవ్రత కారణంగా ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం నుంచే నగరంలో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. ఆకాశం మేఘావృతమై ఉండి, వర్షం వచ్చేలా కనిపించినా, రాత్రి పొద్దుపోయే వరకు చినుకు పడలేదు. ఉక్కపోతతో జనం అల్లాడిపోయారు. అంచనాలను తలకిందులు చేస్తూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో హైదరాబాద్ నగరం అంతటా అకస్మాత్తుగా మోస్తరు వర్షం మొదలైంది. ఈ వర్షం పడటంతో మంగళవారం ఉదయం చల్లని వాతావరణం నెలకొంది. రోడ్లన్నీ తడిసి ముద్దయి, ప్రయాణికులకు కాస్త ఉపశమనం లభించింది. అయితే ఈ చల్లని వాతావరణం ఎంతో సేపు నిలవలేదు. సూర్యోదయం తర్వాత వేడి పుంజుకుంది. మధ్యాహ్నం సమయానికి ఉష్ణోగ్రతలు మళ్లీ 40 డిగ్రీల సెల్సియస్ దాకా చేరాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 37 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. దీనివల్ల మధ్యాహ్నం పూట రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఎండ తీవ్రతకు జనం ఇళ్లకే పరిమితం కాక తప్పలేదు. ఏసీలు, కూలర్లు ఆన్ చేసినా వేడి తగ్గడం లేదని ప్రజలు వాపోతున్నారు. వాతావరణంలో కనిపిస్తున్న ఈ హెచ్చుతగ్గులు ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సొసైటీ గణాంకాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఆర్‌సీపురంలో అత్యధికంగా 114.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా మోస్తరు వర్షాలు కురిశాయి. రికార్డు స్థాయిలో పడిన ఈ వానతో కాలనీల్లో నీరు నిలిచిపోయినా, భానుడి తాపం నుంచి తాత్కాలికంగా విముక్తి లభించింది. ఏదేమైనా ఆకస్మికంగా కురిసిన ఈ వానలు నగరవాసులను ఆశ్చర్యపరిచాయి. గాలిలో తేమ శాతం పెరగడంతో ఉక్కపోత కూడా అధికంగానే ఉంది.




రాబోయే 24 గంటల్లో హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. సాయంత్రం లేక రాత్రి వేళల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేక ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గాలిలో వేగం పెరగవచ్చని కూడా నిపుణులు సూచిస్తున్నారు. నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 నుండి గరిష్టంగా 33 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్నా, వాతావరణం అస్థిరంగా ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. డీహైడ్రేషన్ బారిన పడకుండా తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండలో ప్రయాణాలు చేయాల్సి వస్తే తలపాగా లేక గొడుగు ధరించడం తప్పనిసరి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం సమయంలో బయటకు రాకపోవడమే మంచిది. వాతావరణ మార్పుల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారులు కూడా సూచిస్తున్నారు. నగరం పెరుగుతున్న కొద్దీ వస్తున్న కాంక్రీట్ అడవుల వల్ల వేడి ప్రభావం మరింత పెరుగుతోంది. చెట్లు నరికివేత, పచ్చదనం తగ్గడం వల్ల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయని పర్యావరణవేత్తలు ఆవేదన చెందుతున్నారు. వర్షాలు కురిసినా త్వరగా ఆవిరైపోతుండటంతో భూగర్భ జలాలు కూడా ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. నగరం చుట్టూ ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్రమైన నీటి ఎద్దడి తప్పదని హెచ్చరిస్తున్నారు. వర్షాలు పడే సమయంలో ఉరుములు, మెరుపులతో జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. చెట్ల కింద లేక కరెంట్ స్తంభాల దగ్గర ఆశ్రయం పొందడం ప్రమాదకరం. ముఖ్యంగా బైకుల మీద ప్రయాణించే వారు వర్షం పడుతున్నప్పుడు ఎక్కడికక్కడ సురక్షిత ప్రాంతాల్లో ఆగడం మేలు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు నీరు నిలిచినప్పుడు వాహనాలను తరలించడానికి ఇబ్బంది పడకుండా చూసుకోవాలి. అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు.

# అవినీతికి అడ్డాగా ఎక్సైజ్ శాఖ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి అక్రమ సంపాదన బండారం బయటపడింది. ఆయనపై అవినీతి నిరోధక శాఖ అధికారుల నిఘా ఫలితంగా భారీ స్థాయిలో అక్రమాస్తులు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ అధికారి హోదాలో ఉంటూ మల్లారెడ్డి అక్రమంగా కూడబెట్టిన సంపదను చూసి అధికారులు సైతం విస్తుపోయారు. ఉదయం నుంచే ఆయన నివాసం ఉంటున్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లు, హైదరాబాద్‌లోని నివాసాలు, బంధువులు, బినామీల ఇళ్లు ఇలా మొత్తం పది ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు మెరుపు దాడులు నిర్వహించాయి.



ఈ సోదాల్లో అక్రమ సంపాదనకు సంబంధించిన కీలక ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం, మల్లారెడ్డి దాదాపు రూ.3 కోట్ల విలువైన అక్రమాస్తులను కలిగి ఉన్నట్లు గుర్తించారు. అయితే రియల్ ఎస్టేట్ మార్కెట్ ధరలతో పోలిస్తే, ఈ ఆస్తుల విలువ ప్రస్తుతం పది రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. తన పదవిని అడ్డం పెట్టుకుని మల్లారెడ్డి అక్రమ మార్గాల్లో ఈ సంపదను కూడబెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సోదాలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని అక్రమ లావాదేవీలు వెలుగులోకి వస్తుండటంతో, ఎక్సైజ్ శాఖలో ఈ వ్యవహారం పెద్ద చర్చకు దారితీసింది. అత్యున్నత స్థాయి అధికారి అవినీతికి పాల్పడటం ఇప్పుడు నిజామాబాద్ అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. సోదాల్లో భాగంగా మల్లారెడ్డి పేరుతో ఉన్న భారీ ఆస్తుల చిట్టాను ఏసీబీ బయటపెట్టింది. నిజామాబాద్, హైదరాబాద్ నగరాల్లో ఆయనకు ఏకంగా నాలుగు ఇళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు ఒక భారీ వాణిజ్య సముదాయం కూడా ఆయన పేరుతో నమోదై ఉంది. కేవలం ఇళ్లు, వాణిజ్య సముదాయాలే కాకుండా హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లు ఉండటం గమనార్హం. ఆయన పెట్టుబడుల దాహం ఇంతటితో ఆగలేదు. దాదాపు పది ఎకరాల వ్యవసాయ భూమిని కూడా మల్లారెడ్డి అక్రమ సంపాదనతో కొనుగోలు చేసినట్లు అధికారులు నిర్ధారించారు. పత్రాల పరిశీలనలో ఆయన పేరిట ఉన్న ఆస్తుల చిట్టా తడిసి మోపెడవుతోంది. నగదు మరియు బ్యాంకు డిపాజిట్ల రూపంలో కూడా మల్లారెడ్డి భారీగా సొమ్మును దాచుకున్నట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడైంది. తనిఖీల సమయంలో ఆయన నివాసంలో రూ.3.31 లక్షల నగదును అధికారులు లెక్కించగా, బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.50 లక్షల డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. ఎక్సైజ్ శాఖలో ఎస్పీ స్థాయి అధికారిగా పనిచేస్తున్న వ్యక్తికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయనే అంశంపై ఏసీబీ ఆరా తీస్తోంది. బినామీ పేర్లతో కొనుగోలు చేసిన భూములు, ప్లాట్ల పత్రాలను కూడా అధికారులు సీజ్ చేశారు. ఈ సోదాల ద్వారా సేకరించిన కీలక పత్రాలను ఫైనాన్షియల్ ఆడిట్ కోసం పంపించేందుకు ఏసీబీ సన్నాహాలు చేస్తోంది. ఈ అవినీతి ఘటనపై ఏసీబీ అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నారు. మల్లారెడ్డిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న అధికారులు, ఆయనను విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు. సోదాలు పూర్తయిన వెంటనే సాయంత్రం వేళ నాంపల్లి కోర్టులో ఆయనను హాజరుపరుస్తామని అధికారులు స్పష్టం చేశారు. అక్రమాస్తుల కేసులో రిమాండ్ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. మల్లారెడ్డి సంపాదనకు సంబంధించి మరిన్ని బినామీ పేర్లను విచారణలో వెలికితీయాలని ఏసీబీ భావిస్తోంది. అవినీతి అధికారుల పాలిట ఏసీబీ సింహస్వప్నంగా మారుతోందనడానికి ఈ ఘటనే తాజా నిదర్శనం. ఎక్సైజ్ శాఖలో ఎస్పీ హోదాలో ఉన్న అధికారి ఇంట్లో దాడులు జరగడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ వంటి కీలక పదవిలో ఉండి, బాధ్యతారహితంగా వ్యవహరించడం పట్ల శాఖా పరమైన విమర్శలు వస్తున్నాయి. మల్లారెడ్డికి ఎవరెవరు సహకరించారు, ఆయన బినామీలు ఎవరు అనే కోణంలో ఏసీబీ దర్యాప్తును వేగవంతం చేసింది. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి జీతంతో ఇన్ని కోట్లు సంపాదించడం అసాధ్యమని, అధికార దుర్వినియోగంతోనే ఈ సంపద పెరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడుల ప్రభావం ఎక్సైజ్ శాఖలో మిగిలిన అధికారులపై కూడా పడే అవకాశం ఉంది. నిజామాబాద్ జిల్లాలో అవినీతికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఇది ఒక కీలక మలుపు అని స్థానికులు భావిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామనే సంకేతాలను ఏసీబీ బలంగా పంపుతోంది. మల్లారెడ్డి కేసులో ఏసీబీ అనుసరిస్తున్న తీరు పట్ల సామాన్య ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. కేవలం ఆస్తుల జప్తుతోనే సరిపెట్టకుండా, ఈ అవినీతికి మూల కారణమైన వారిని కూడా కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల సోదాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. అక్రమ ఆస్తుల కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. సోదాల సందర్భంగా ఏసీబీకి దొరికిన అదనపు ఆధారాలు కేసును మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. డిజిటల్ డేటా, ఫోన్ కాల్ రికార్డులను కూడా పరిశీలిస్తున్న అధికారులు, మల్లారెడ్డికి ఉన్న వ్యాపార భాగస్వాముల వివరాలను సేకరిస్తున్నారు. ఎక్సైజ్ శాఖలో అనుమతులు, బదిలీలు, ఇతర ఫైళ్లలో మల్లారెడ్డి అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించారు. కేసు దర్యాప్తులో భాగంగా మరిన్ని చోట్ల తనిఖీలు చేపట్టే అవకాశం ఉంది. మల్లారెడ్డి అరెస్టుతో ఆయన బంధువులు, సన్నిహిత వర్గాల్లో గందరగోళం నెలకొంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, అవినీతికి పాల్పడితే ఎవరూ తప్పించుకోలేరని ఏసీబీ స్పష్టం చేసింది. మల్లారెడ్డికి చెందిన అక్రమ ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడంతో ఆయన పరువు పూర్తిగా గంగలో కలిసింది. సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉంటూ, ప్రజల సొమ్మును అక్రమంగా దోచుకోవడమే కాకుండా, బినామీ పేర్లతో ఆస్తులు పెంచుకోవడం నేరమని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**ఎస్ఐ అనిల్ రెడ్డి**




**విశాలభారతి:** మాక్లూర్ మండలం మాణిక్ బండారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ అనిల్ రెడ్డి మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి మరియు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది మరియు వివిధ తరగతుల పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎస్ఐ అనిల్ రెడ్డి విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉంటూ, చదువు పట్ల ఆసక్తి పెంచుకొని తమ తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తగు సూచనలు చేశారు.డ్రగ్స్, గంజాయి గురించి ఏమైనా సమాచారం ఉన్నచో తమకు గానీ నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి గాని లేదా డయల్ 100 సమాచారం ఇవ్వవలసిందిగా వారికి వివరించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రశాంతంగా విద్యాసంస్థల బంద్




**చౌటుప్పల్, విశాలభారతి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బందుకు పిలుపునిచ్చిన రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పట్టణ మరియు మండలాల ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బందును పాటించాయి .ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బతరాజు కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 12000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేలైన దిశగా ప్రాణాలికలు రచిస్తుంది.అలాగే కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారిన విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ యంత్రాంగం 25% పేద విద్యార్థులకు అందించాల్సిన ఉచిత విద్యను అందించకుండా అధికారులను మేనేజ్ చేస్తూ స్కూళ్లలో బుక్స్ విక్రయిస్తూ పేద తల్లిదండ్రుల వారి జీవితాల్లో మన్నుకొడుతూ ప్రవేట్ మాఫియా లాగా తయారవుతున్న ప్రైవేట్ పాఠశాలలకు మద్దతు పలుకుతున్న విద్యాశాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో రానున్న రోజులలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఇంకా అధికంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు దూసరి శివ సాయి,పల్చం రిత్విక్,అభి,కొత్త సాయి,నందగిరి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్డ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**విశాలభారతి గోదావరిఖని:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ఆర్మ్డ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించి, హెడ్‌క్వార్టర్స్,ఆర్ఐ కార్యాలయం, డాగ్ స్క్వాడ్ గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి సిబ్బంది వివరాలు,విధుల నిర్వహణ,స్పెషల్ పార్టీ సిబ్బంది విధులు,ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.హెడ్‌క్వార్టర్స్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్

**ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి.. కలెక్టర్‌తో కలిసి నవీపేటలో స్థల పరిశీలన**



**నిజామాబాద్, విశాలభారతి:** బోధన్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాగా, అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థులు సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన జిల్లా పోలీస్ అధికారి



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు ఇటీవల హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయంలో బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ ను శాలువాతో సన్మానించి. జ్ఞాపకార్థం మెమొంటోను అందించారు. పట్వారి తులసి సేవలు ఆదర్శం అని వారికి మా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని . సమాజంలో ఇలాంటి సేవకులు కూడా అవసరం. చిన్న వయసు నుండి సమాజ సేవలు చేయడం అలవాటు పంచుకున్న వ్యక్తి. రచించిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని. చేసిన సేవలు మరువలేనివని. ఇకముందు ఏదైనా సేవలు చేయాలనుకున్నప్పుడు పోలీసుల సాయం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చోరీ.. బ్యాంకు ఖాతాలోని రూ.1.04 లక్షలు మాయం

- **కూరగాయల మార్కెట్‌లో చోరీకి గురైన ఫోన్ ద్వారా ఏడు విడతల్లో నగదు బదిలీ**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన నాగోల్ పోలీసులు**

**విశాల భారతి , అబ్దుల్లాపూర్ మెట్ :** కూరగాయల మార్కెట్‌లో మొబైల్ ఫోన్ చోరీకి గురైన ఓ రిటైర్డ్ ఉద్యోగి బ్యాంకు ఖాతా నుంచి రూ.1,04,600ను సైబర్ నేరగాళ్లు అక్రమంగా బదిలీ చేసిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుందని నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు. ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడలోని ఆనంద్‌నగర్‌కు చెందిన దేవళ్ల గోవర్ధన్ (64) రిటైర్డ్ ఉద్యోగి. ఈ నెల 7వ తేదీన కూరగాయల మార్కెట్‌కు వెళ్లిన సమయంలో ఆయన మొబైల్ ఫోన్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. అనంతరం మరుసటి రోజు కొత్త మొబైల్ ద్వారా తన ఫోన్‌పే (PhonePe) ఖాతాను పరిశీలించగా, గుర్తు తెలియని వ్యక్తులు ఆయన అనుమతి లేకుండా ఏడు విడతల్లో మొత్తం రూ.1,04,600ను వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో బాధితుడు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయడంతో పాటు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ వెల్లడించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు

- **లష్కర్‌గూడ బ్రిడ్జిని అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం**
- **కాంగ్రెస్ నేతల విమర్శలు**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బిబ్లాక్ అధ్యక్షుడు సిహెచ్ భాస్కర్ చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని, ఇదే విధంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కూడా ఇబ్రహీంపట్నం ప్రజలు రాజకీయంగా ఇంటికే పరిమితం చేస్తారని అన్నారు. లష్కర్‌గూడ బ్రిడ్జి అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించిన ఆయన, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని పలు బ్రిడ్జిల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. 2021 వరదల్లో దెబ్బతిన్న వంతెనలను పట్టించుకోకుండా ఇప్పుడు లష్కర్‌గూడ బ్రిడ్జిపై మాత్రమే ప్రేమ చూపడం రాజకీయ నాటకమేనని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బిబ్లాక్ అధ్యక్షుడు సిహెచ్ భాస్కర్ చారి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, ఆలయాల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోహెడలో 179 ఎకరాల్లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ద్వారా సుమారు 40 వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తోందన్నారు. అనాజ్‌పూర్ నుంచి ఘట్‌కేసర్ వరకు రోడ్డు అభివృద్ధికి రూ.29 కోట్ల నిధులు మంజూరయ్యాయని, దీనికి సంబంధించిన అధికారిక పత్రాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైందని, ప్రస్తుతం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్లాపూర్మెట్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ సర్పంచ్ మందుల విజయ శ్రీశైలం గౌడ్, లష్కర్‌గూడ సర్పంచ్ ఐలయ్య యాదవ్,గుంతపల్లి సర్పంచ్ జంగయ్య, జాఫర్‌గూడ సర్పంచ్ వెంకటేష్ యాదవ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచులు బాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.34 లక్షలు కాజేసిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- **హర్యానాకు చెందిన ఇద్దరు నిందితులు అదుపులో**
- **రూ.34 లక్షల నగదు, హోండా యాక్టివా స్వాధీనం**

**అబ్దుల్లాపూర్ మెట్, విశాలభారతి :** ఏటీఎం కేంద్రాల వద్ద నగదు జమ చేసేందుకు వచ్చే అమాయక ప్రజలను మాటల్లో మభ్యపెట్టి వారి దృష్టిని మరల్చి నగదు అపహరిస్తున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను హయత్‌నగర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో హర్యానా రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.34 లక్షల నగదు, నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు హయత్‌నగర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. క్రైమ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హర్యానా రాష్ట్రానికి చెందిన ఈ ముఠా సభ్యులు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల వద్ద నగదు జమ చేసేందుకు వచ్చే వ్యాపారులు, సంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రజలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారు. నగదు జమ చేసే సమయంలో బాధితులతో పరిచయం పెంచుకుని, వివిధ కారణాలు చెప్పి వారి దృష్టిని మరల్చడం (అటెన్షన్ డైవర్షన్) ద్వారా నగదు సంచులను అపహరించడం వీరి ప్రధాన నేర విధానమని తెలిపారు. నేరానికి ముందు నిందితులు ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల వద్ద మాటు వేసి నగదు ఎక్కువగా తీసుకొచ్చే వ్యక్తులను గుర్తిస్తారు. అనంతరం వారితో మాటలు కలిపి, నోట్లు కింద పడిపోయాయని, వాహనం వద్ద ఏదో జరిగిందని లేదా ఇతర కారణాలతో బాధితుల దృష్టిని మరల్చి, క్షణాల్లో నగదు సంచులను అపహరించి అక్కడి నుంచి పరారవుతారని వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసును పోలీసులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, సెల్‌ఫోన్ డేటా, నిందితుల కదలికలను విశ్లేషించి ప్రత్యేక బృందాలు వారి ఆచూకీని గుర్తించాయి. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, హయత్‌నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు.అరెస్టు చేసిన నిందితుల నుంచి రూ.34 లక్షల నగదు, నేరానికి ఉపయోగించిన *హోండా యాక్టివా ద్విచక్ర వాహనం (ఏపీ39క్యూహెచ్3173)ను స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. విచారణలో నిందితులపై తెలంగాణ రాష్ట్రంలోని హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, ముషీరాబాద్, యాదాద్రి భువనగిరి పోలీస్ స్టేషన్లతో పాటు హర్యానా రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలోనూ అనేక చోరీ కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా నేరాలకు పాల్పడిన చరిత్ర ఈ ముఠాకు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఎల్‌బీ నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. అనురాధ, ఐపీఎస్ అభినందించినట్లు క్రైమ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. ప్రజలు ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల వద్ద నగదు లావాదేవీలు నిర్వహించే సమయంలో అపరిచితుల మాటలను నమ్మరాదని, నగదు సంచులను క్షణం కూడా నిర్లక్ష్యంగా వదిలి పెట్టవద్దని, ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని క్రైమ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ సూచించారు. హయత్‌నగర్ పోలీసులు ఇలాంటి నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నోటిఫైడ్ విత్తన రకాల మేళ



**నిజామాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాక్లూర్ మండలంలోని మాక్లూర్, చిన్నాపూర్ గొట్టుముక్కల.. గుంజలి. అమ్రాద్. గ్రామాల రైతు వేదికల వద్ద నోటిఫై డ్ విత్తన రకాల మేలా నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు . స్థానిక రిటైల్ విత్తన విక్రయదారులు పాల్గొని, తమ వద్ద అందుబాటులో ఉన్న ప్రభుత్వ నోటిఫైడ్ విత్తన రకాలను రైతులకు ప్రదర్శించి. రైతులకు వాటి వాడకం. తిరుగుబడిపై అవగాహన కల్పించారు. రైతులకు నాణ్యమైన. ప్రభుత్వం ధృవీకరించబడిన అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగింది. రైతులు ప్రభుత్వం అనుమతి పొందిన విత్తన. ఎరువుల దుకాణాల వద్ద విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు వాటికి సంబంధించిన బిల్లులు తప్పకుండా తీసుకోవాలని. భూమిలో విత్తనం వేసిన తర్వాత మొలకలు సరిగా మొలువని ఎడల. నాసిరకంగా వివిధ రకాల గా మొలసినప్పుడు సంబంధిత వ్యవసాయ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని. 24 గంటల్లోపు వ్యవసాయ అధికారులు వ్యవసాయ క్షేత్రానికి వచ్చి పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని. అందించిన నివేదిక ద్వారా డీలర్ యొక్క లైసెన్స్ మరియు కఠిన శిక్షలు ఉంటాయని. డీలర్లు తమ కక్కుర్తి కొరకు ప్రభుత్వం నిషేధించబడిన ఫ్యాక్టరీల వద్ద తక్కువ ధర కొని విత్తనాలను రైతులకు అమ్మకూడదని ఎక్కడైనా ఫిర్యాదులు అందుకే తక్షణమే వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షలు తప్పని హెచ్చరించారు. ప్రతి రైతు పంట మార్పిడి పై అవగాహన కల్పించుకోవాలని. కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి. వ్యతిరేకంగా వేయకూడదని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ చిన్న గంగాధర్.. చిట్లి సర్పంచ్ భూమన్న. వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల వ్యవసాయ అధికారులు, సహాయ సంచాలకులు, విత్తన డీలర్లు . రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొప్పల రవీందర్**




**భద్రాచలం. ,విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమాదేవి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టైలు, బెల్టులు, షూస్ తదితర వస్తువులను తమ సంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడం సరికాదని పేర్కొన్నారు. ఇటువంటి దోపిడీ విధానాలను ప్రభుత్వం అరికట్టి, విద్యార్థులు ఎక్కడైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అనేక మౌలిక సమస్యలు కొనసాగుతున్నాయని, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, విద్యుత్, శుభ్రత వంటి కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారానే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ విద్యను పరిరక్షించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు అందజేసిన వినతిపత్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందువర్ధన్ సాయికుమార్ కిషోర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ శ్యామ ప్రసాద్ కు ఘన నివాళి



**సికింద్రాబాద్, విశాల భారతి :** జనసంఘ్ స్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులు అర్పించారు. నాడు ఆయన కన్న అఖండ భారత కలనే... నేడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 ని రద్దు చేసి నిజం చేశారు. కాశ్మీర్‌ను భారతదేశంలో సంపూర్ణ భాగం చేసి ముఖర్జీ గారి ఆశయాలను సాకారం చేశారు. మధురనగర్ కాలనీలో డివిజన్ నాయకులతో కలిసి కంటెస్టేడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు: సీనియర్ నాయకులు సతీష్ నేత ,మూల అరవింద్ ,గుండ్రపల్లి శ్రీనివాస్ ,సత్యనారాయణ ,సాయి ముదిరాజ్ ,యాదమ్మ ,మమత ,భిక్షపతి ,నాగరాజు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఐక్యతే రాజ్యాధికారానికి బాట



**విశాల భారతి , అబ్దుల్లాపూర్ మెట్ :** మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు ఐక్యతను చాటుతూ వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయంగా ముందుకు సాగాలని మాదిగల మహాశక్తి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రుద్రవరం యాదగిరి, పరమేశ్ మాదిగ పిలుపునిచ్చారు. జులై 2న ఎల్‌బీనగర్‌లో మాదిగ మహాశక్తి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఎల్‌బీనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బీజేఆర్ విగ్రహాల వద్ద ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాదిగ సమాజం ఐక్యంగా ఉంటేనే రాజకీయంగా బలపడగలదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో తెలంగాణలో మాదిగలు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మాదిగ సమాజాన్ని విభజించే నాయకులను ప్రజలు గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. మాదిగల హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జులై 2న ఎల్‌బీనగర్‌లో జరగనున్న మాదిగ మహాశక్తి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ సంఘాల నాయకులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్, నాయకులు పి. వినోద్, శేఖర్, బాలముల కృష్ణ, ఎల్లయ్య, వెంకటేశ్, మీసాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ధర్నా

**తుర్కయంజాల్ న్యూ శ్రీ చైతన్య కళాశాల ఎదుట ఉద్రిక్తత – పోలీసుల జోక్యం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** తుర్కయంజాల్‌లోని న్యూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మంగళవారం విద్యార్థులు, విద్యార్థినులు కళాశాల ఎదుట ధర్నాకు దిగారు. సర్టిఫికెట్లు వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా తమపై ఆదిభట్ల సీఐ దురుసుగా ప్రవర్తించారని, విద్యార్థినులపై కూడా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు ఆరోపించారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో కళాశాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం, పోలీసుల అధికారిక స్పందన రావాల్సి ఉంది.

## రైతుల ఆదాయం పెంపే లక్ష్యం – వ్యవసాయ వర్సిటీ సదస్సు




**రాజేంద్రనగర్, విశాల భారతి :** రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం మంగళవారం విస్తృత స్థాయి సదస్సు నిర్వహించింది. "రైతు ఆదాయ భద్రత - మార్గాలు, ప్రత్యామ్నాయ విధానాలు" అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంచడం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఆ దిశగా అవసరమైన సాంకేతిక విధానాల రూపకల్పన బాధ్యతను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పగించినట్లు చెప్పారు. భాగస్వాముల అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు విస్తీర్ణం అధికంగా పెరగడం వల్ల కొనుగోలు, నిల్వల విషయంలో సవాళ్లు ఎదురవుతున్నాయని జానయ్య అన్నారు. ప్రభుత్వమే మొత్తం పంటను కొనుగోలు చేయడం వల్ల మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారులు, ఎగుమతిదారుల పాత్ర తగ్గుతోందని, దాంతో సరఫరా లోపించి వినియోగదారులకు బియ్యం ధరలు పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రైతులు, వినియోగదారులకు ఆశించిన స్థాయిలో లాభాలు అందడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, పంటల విలువ జోడింపు, ఉప ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి స్థాయి కొనుగోలుదారుగా కాకుండా సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఆదాయ భద్రతకు సంబంధించి మరిన్ని చర్చలు జరిపి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణకు అడుగులు

- ఎస్ఐఆర్ అవగాహనకు 2కే రన్
- ప్రతి అర్హుడైన ఓటరికి జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం
- ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వై. శ్రీనివాస్ రెడ్డి

**విశాలభారతి , అబ్దుల్లాపూర్ మెట్ :**




ప్రతి అర్హుడైన ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల్లో ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు ఆయన ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నంలో 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో అర్హులైన కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు మారినవారు, అనర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, ఏవైనా మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30వ తేదీ లోపు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సెప్టెంబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 359 మంది బీఎల్ఓలు, 39 మంది సూపర్వైజర్లతో పాటు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు ఆర్డీఓ వెల్లడించారు. ప్రజలు పూర్తి సహకారం అందించి తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్‌వో మద్ది మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల తహసీల్దార్లు సునీత రెడ్డి, ప్రసాద్ రావు, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్‌లో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

- బీజేపీ ఆధ్వర్యంలో నివాళులు, మొక్కల పంపిణీ



**మియాపూర్ విశాల భారతి:** దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన జాతీయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఘనంగా నిర్వహించింది.డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మైత్రినగర్ కమాన్, ఇంజనీర్ ఎంక్లేవ్ వద్ద ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానికంగా మొక్కలు నాటారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పూర్తి విలీనం కోసం ముఖర్జీ చేసిన త్యాగం చిర స్మరణీయమన్నారు. ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్‌ను దేశంలో అంతర్భాగం చేశారని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం సుపరిపాలన, సంక్షేమ దిశగా సాగుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సజ్జ కోటేశ్వరావు, దేవాల్ యాదవ్, రవి గౌడ్, శ్రీధర్ రావు, రమణయ్య, ఆళ్ల వరప్రసాద్, శ్రీశైలం కురుమ, జగన్ గౌడ్, మారెళ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో, చుక్క శ్రీను, నవీన్, రామ్ రెడ్డి, మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనమైన నివాళి

- మేకల సారంగపాణి



**సికింద్రాబాద్, విశాలభారతి :** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.స్వతంత్ర సమరయోధుడు, జన సంఘ వ్యవస్థాపకుడు సిద్ధాంతకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో బౌద్ధ నగర్ డివిజన్లో చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ...... స్వాతంత్ర సమరయోధుడు బహుజనుల ఆశాజ్యోతి జనసంఘ వ్యవస్థాపకుడు సిద్ధాంతకర్త అయిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ఒక దేశంలో ఒకే ప్రధాని ఓకే రాజ్యాంగం ఒకే జెండా ఒకే సిద్ధాంతం ఉండాలని జమ్ము కాశ్మీర్ కోసం పోరాడిన మహా వ్యక్తి అని జైల్లో ఉండి దేశం కోసం అనుమానాస్పదంగా మరణించిన మహనీయుడని ఆయన స్థాపించిన పార్టీ ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నదని ఇది చిరస్మరణీయమని మేకల సారంగ పాణి అన్నారు . ఆయన ఆశయాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కొనసాగిస్తూ భారతదేశన్ని ప్రపంచ పటంలో మొదట స్థానంలో నిలపెట్టారని సారంగపాణి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దర్ల శ్యాంసుందర్, కాసాని శ్రీశైలం గౌడ్, సైలేంద్రి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలి

- అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో రైతు విత్తన మేళా
- రైతులకు పలు సూచనలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు విత్తన మేళా కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా చిలుక మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేసి వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధానాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. సరైన విత్తనాల ఎంపికతో పాటు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తే దిగుబడులు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని అన్నారు. అనంతరం రైతు విత్తన మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్లను సందర్శించి పలు రకాల వరి విత్తనాలు, కూరగాయల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. రైతులు నకిలీ విత్తనాలు, నాసిరకం వ్యవసాయ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన విత్తనాలు, మందులనే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్. భాస్కర చారి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి పల్లవి, వివిధ గ్రామాల సర్పంచులు పబ్బతి బాలకిషన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కాలనీ ప్రవేశ ద్వారం చెరువుగా మారింది



**ప్రజల ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు కమిషనర్ రంగనాథ్ హామీ**

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

భారీ వర్షాల సమయంలో శ్రీ వేంకటేశ్వర కాలనీ ప్రవేశ ద్వారం వద్ద నీరు నిలిచిపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇటీవల హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ గారు మంగళవారం సాయంత్రం కాలనీని స్వయంగా సందర్శించి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు నిలిచిపోవడానికి కారణాలను అధికారులు ద్వారా తెలుసుకుని, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎలైట్ స్కూల్ సమీపంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 60 అడుగుల రహదారిని కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి ప్రారంభం వల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి స్వయంగా కాలనీకి విచ్చేసిన కమిషనర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీలు త్వరలో అమలవుతాయని, తద్వారా ప్రాంత ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి, సిటిజెన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్, నర్సింగ్ డివిజన్ ఏఈ సంతోష్, కాలనీ సభ్యులు సుజాత, లక్ష్మి, జ్ఞానేశ్వరి, స్వాతి, అఖిల్, అష్రఫ్, నరసింహ రెడ్డి, సమర్ రెడ్డి, సాగర్, మాజీ కౌన్సిలర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి లో ఓటర్ల జాబితా సవరణపై శిక్షణ శిబిరం




**రాజేంద్రనగర్, విశాల భారతి :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ )పై నియోజకవర్గ స్థాయి అవగాహన మరియు శిక్షణ శిబిరం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బూత్ లెవెల్ ఏజెంట్లకు ( బిఎల్ఏఎస్ ) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం గుత్తా అమిత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సార్ పై సమగ్ర వివరణ ఇస్తూ శిక్షణ అందించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ముఖ్యమని తెలిపారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై పూర్తి అవగాహనతో పని చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా శిబిరంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం




**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, విశాల భారతి :**

రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుట్ట మల్లారం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు సదస్సులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు సదస్సుల ద్వారా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలతో పాటు ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచి వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సూచనలు, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, "రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది" అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు, సాగునీటి అవసరాలు, విత్తనాలు మరియు ఎరువుల లభ్యతపై వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీప్రైమరీ విద్యతో చిన్నారులకు బంగారు భవిష్యత్

- రావి నారాయణరెడ్డి కాలనీలో ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జగదీశ్వర్ రావు పిలుపు



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు చిన్నారుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) జగదీశ్వర్ రావు పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, రావి నారాయణరెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీప్రైమరీ పాఠశాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యం ఇ ఓ మాట్లాడుతూ.. చిన్నారుల్లో ప్రాథమిక దశ నుంచే అభ్యాస నైపుణ్యాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంపొందించేలా ప్రభుత్వం ఆధునిక విద్యా విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, సమీప కాలనీలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలలో చేర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు, పలకలు పంపిణీ చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారికి చదువుపై ఆసక్తి పెంపొందేలా ప్రోత్సహించారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అపార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాలుగో తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని ఎంఈఓ జగదీశ్వర్ రావు సంస్థ ప్రతినిధులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ ఇండియా జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, సరోజ, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు అనిత, విద్యా కమిటీ చైర్మన్ కాటి అరుణ, ఉపాధ్యాయులు జ్ఞానసుందరి, నాగసింధు, చంద్రలీల, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**అనారోగ్య మహిళకు రెండున్నర లక్షల ఆర్థిక సహాయం**



**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధి నెహ్రూనగర్ కాలనీకి చెందిన నుస్రత్ జాన్‌కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరు పత్రాన్ని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా మారిందని, ఆర్థిక స్థోమత లేని వారికి ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక భరోసా ఇస్తోందని తెలిపారు. ప్రజాక్షేమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. సహాయం అందించిన గాంధీకి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో నాయకులు మిరియాల ప్రీతమ్, శ్రీనివాస్ రెడ్డి, మోజేష్ పాల్గొన్నారు.

## మియాపూర్‌లో విషాదం

**ఫోన్ మాట్లాడుతూ టెర్రస్ నుంచి పడి యువతి మృతి**



**సైబరాబాద్ విశాల భారతి:** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మయూరినగర్‌లోని బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫోన్ మాట్లాడుతూ టెర్రస్ నుంచి పడి 20 ఏళ్ల యువతి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బుద్ధ శ్రీ ప్రాణమ్య మృతురాలిగా గుర్తించారు. అమెరికాలో ఉంటున్న తల్లిదండ్రులతో కలిసి ఇటీవల అమ్మమ్మ ఇంటికి వచ్చింది. మధ్యాహ్నం ఐదో అంతస్తు టెర్రస్‌పై ఫోన్ మాట్లాడుతూ గోడకు ఆనుకొని నిలబడగా అదుపు తప్పి కిందపడింది.వాచ్‌మ్యాన్ సమాచారంతో తల్లి ప్రశాంతి కూతురిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రాణమ్య ఆన్‌లైన్ డిగ్రీ చదువుతోందని, రెండు మూడు రోజుల్లో వేరే ఫ్లాట్‌కు మారాల్సి ఉందని స్థానికులు తెలిపారు.ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెర్రస్ రైలింగ్ ఎత్తు, భద్రతా చర్యలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## 60 గజాల పట్టాల సమస్య పరిష్కారానికి ఉపముఖ్యమంత్రికి వినతి

**భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన గ్రామ ప్రతినిధులు**



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో 60 గజాల ఇంటి స్థలాల పట్టాల సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల తరఫున గతంలో మంజూరైన పట్టాల ప్రతులు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల (జి.ఓ) కాపీలను నాయకులకు అందజేశారు. సమస్యను పూర్తిగా పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన అనంతరం మరోసారి సమావేశమై ఈ అంశంపై సమగ్రంగా చర్చించి పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలుగురు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సుల్తాన్‌పల్లిలో వాగు ఉద్ధృతి...రహదారి నీటమునిగింది

**అప్రమత్తమైన పోలీసులు, ప్రజలకు హెచ్చరికలు!**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రంగారెడ్డి జిల్లాలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ఈ.సి వాగు ఉధృతంగా ప్రవహించింది. వాగు ఉప్పొంగి ప్రవహించడంతో సుల్తాన్‌పల్లి నుండి మొయినాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా నీటమునిగిపోయింది. దీంతో రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. పరిస్థితిని అంచనా వేసేందుకు ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ , చెవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ , శంషాబాద్ ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, సెక్టర్ ఎస్సై సయ్యద్ సాదత్ అలీతో పాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వాగు వద్ద ప్రజలు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రత చర్యలు చేపట్టారు. గ్రామస్తులతో మాట్లాడిన కమిషనర్ తరుణ్ జోషి, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని, కరెంట్ పోల్స్ దగ్గరకు వెళ్లకూడదని హెచ్చరించారు. పాత, ప్రమాదకర ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. చిన్నపిల్లలను ప్రమాద ప్రాంతాలకు వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే డయల్ 112 కు కాల్ చేయాలని పోలీసులు స్పష్టం చేశారు.

# మయూరినగర్‌లో వన్ డే వన్ వార్డ్ సమీక్ష

**పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ ఆదేశం**

**మియాపూర్ - విశాల భారతి**



మియాపూర్ డివిజన్ పరిధి మయూరినగర్ కాలనీలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీ సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.కాలనీవాసులు తమ సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కమిషనర్, గాంధీ దృష్టికి తెచ్చారు. కాలనీ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల్లో అలసత్వం వద్దని అధికారులను గాంధీ ఆదేశించారు. మయూరినగర్‌లో అన్ని హంగులతో పార్కును సుందర వనంగా తీర్చిద్దినట్లు తెలిపారు. మియాపూర్ వార్డ్‌లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని, సిమెంటు రోడ్లు, రోడ్ల మరమ్మత్తులు, కాలువల విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు.వర్షాకాలం దృష్ట్యా కాలువ పనులు, పార్కుల అభివృద్ధి, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, తడిపొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మున్సిపల్ అధికారులు శ్రీకాంతిని, గోవర్ధన్, రూపదేవి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**భారీ వర్షా లతో అప్రమత్తంగా ఉండండి**


**- ప్రజలకు పిఎసి చైర్మన్ గాంధీ విజ్ఞప్తి**

నిన్న కురిసిన భారీ వర్షాలతో మయూరినగర్, శ్రీల గార్డెన్, శ్రీరంగపురం తదితర కాలనీల్లో ముంపు సమస్యలు తలెత్తాయి. ముంపు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ సృజన, డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరం తప్పితే ప్రజలు బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు, తెగిన వైర్లు ముట్టుకోవద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మయూరినగర్‌లో విద్యుత్ నిలిపివేత

**నిర్వహణ పనుల కారణంగా 2 ఫీడర్లలో షట్‌డౌన్**

**హైదర్ నగర్ విశాల భారతి :** మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా బుధవారం 2 ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు హైదర్‌నగర్ ఆపరేషన్ ఏఈ తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు 11 కేవీ ఓల్డ్ ఏజ్ హోమ్ ఫీడర్‌లో షట్‌డౌన్ ఉంటుంది. దీంతో ఓల్డ్ ఏజ్ హోమ్, మయూరినగర్, కొరుకొండ సైనిక్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు 11 కేవీ మయూరినగర్ ఫీడర్‌లో విద్యుత్ కోత ఉంటుంది. మయూరినగర్, ఎస్‌బీఐ బ్యాంక్ రోడ్, ఆర్క్ టవర్స్ రోడ్ ప్రాంతాలు ఈ షట్‌డౌన్‌తో ప్రభావితమవుతాయి. నిర్వహణ పనులు త్వరగా పూర్తయితే నిర్ణీత సమయానికి ముందే విద్యుత్ పునరుద్ధరిస్తామని అధికారులు చెప్పారు. విద్యుత్ నిలిపివేత వల్ల కలిగే అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.



**గచ్చిబౌలి ఫీడర్ పరిధిలో....**

గచ్చిబౌలి విభాగం పరిధిలో ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.11 కేవీ సచివాలయ కాలనీ ఫీడర్ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విద్యుత్ కేంద్రం నుంచి, పదకొండు కేవీ ఐఐఆర్‌ఎం ఫీడర్ నానక్‌రాంగూడ విద్యుత్ కేంద్రం నుంచి షట్‌డౌన్ ఉంటుంది.దీంతో నానక్‌రాంగూడ ఆర్థిక జిల్లా, సచివాలయ కాలనీ, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రెండవ దశ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. పనులు త్వరగా పూర్తయితే ముందుగానే విద్యుత్ పునరుద్ధరిస్తామని అధికారులు చెప్పారు.

## గొట్టిముక్కల పద్మారావుకు కేటీఆర్ నివాళులు

**కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా**



**సైబరాబాద్ విశాల భారతి:** తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రముఖ సినీ నిర్మాత, బీఆర్ఎస్ సీనియర్ నేత గొట్టిముక్కల పద్మారావు ఈనెల 21న అకాల మరణంతో సినీ, రాజకీయ వర్గాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ మంగళవారం కూకట్‌పల్లిలోని పద్మారావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మారావు చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పద్మారావు అకాల మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. "పద్మారావు గారు పార్టీకి, ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయం. పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.

**కూకట్‌పల్లితో బలమైన అనుబంధం..**

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... 1954 నవంబర్ 8న జన్మించిన గొట్టిముక్కల పద్మారావు 'పద్మప్రియ ఆర్ట్స్' బ్యానర్‌పై అనేక సినిమాలు నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన రాజకీయాల్లోనూ సక్రియంగా ఉన్నారని కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంతో ఆయనకు బలమైన అనుబంధం ఉందని, ఆ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరవలేనిదని తెలిపారు.పద్మారావు కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు కె.నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గొట్టిముక్కల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ సర్కిల్‌లో వర్షపు నీరు తొలగింపు

- **జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఆకస్మిక తనిఖీ**



**సైబరాబాద్ విశాల భారతి:** మియాపూర్ సర్కిల్ పరిధిలో వర్షపు నీటి నిలుపుదల ప్రదేశాలను జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జేపీఎన్ నగర్, చందానగర్ మెయిన్ రోడ్, గంగారం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద పేరుకుపోయిన నీటిని తక్షణమే తొలగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజలకు సౌకర్యం కల్పించారు.వర్షాల వల్ల వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

- **రాష్ట్ర బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరావు ఘన నివాళి**

**కూకట్ పల్లి విశాల భారతి:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయ నాయకులు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరావు క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత డా. ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా జాతీయవాద ఆలోచనలకు బలమైన పునాది వేశారని, ఆయన త్యాగాలు, పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోటి శ్రీనివాస్ యాదవ్, చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, కూకట్‌పల్లి అసెంబ్లీ ఓబీసీ మోర్చా కోకన్వీనర్ సతీష్ గౌడ్, కూకట్‌పల్లి, ఫతేనగర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాజేంద్రనగర్‌లో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహణ



**రాజేంద్రనగర్: విశాల భారతి**

రాజేంద్రనగర్ అఖండ భారతావని కోసం అవిశ్రాంతంగా పోరాడి, దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శ్రీరాంనగర్ డివిజన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై, పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ సేవ కోసం ఆయన నిరంతరం కృషి చేసిన విధానం అందరికీ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి, ఆయన ఆశయాలు మరియు లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, సీనియర్ నాయకులు జోగు రవి, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడిగే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, సంతు గౌడ్, తలారి చిన్న, ఎల్‌వీ రెడ్డి, పాతలవత్ రామారావు, ఆదిముల చంద్రశేఖర్, మాజర్ భాయ్, మహేశ్వర రెడ్డి, బాలు, రాంబాబు, వెంకట్ రమణ, సత్యనారాయణ, శివా రెడ్డి, ఓం భాను ప్రకాష్, దత్తాత్రేయ, కళ్యాణ్, నాగేందర్, భాస్కర్, కృష్ణ మెస్త్రి, పి. రవి, చెన్న బసవపాండు, బొమ్మరాజు, నర్సింహ, జగన్, దినకర్, పద్మశాలి పురం సంతు, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్..**


**కొత్తగూడెం జిల్లా ఆర్టిఓ కి వినతి పత్రం**



**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సు ఫిట్నెస్ లపై సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీవో రాజశేఖర్ ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ పరిమితీ కంటే ఎక్కువ మొత్తంలో విద్యార్థుల్ని బస్సులో ఎక్కిస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నటువంటి విద్యాసంస్థలపై, లైసెన్సులు లేకుండా మైనర్ డ్రైవర్లను నియమించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలాడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం పునఃప్రాంభం అయిన కూడా ఇంకా ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన మొత్తం 254 బడి బస్సులు ఉన్నాయినీ, ఫిట్‌నెస్ పూర్తి చేసుకున్నవి అందులో ఇప్పటి వరకు 156 బస్సులు మాత్రమే ఆర్టీఏ అధికారుల వద్ద ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకున్నాయి, మిగిలిన 98 బస్సులు ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉందినీ వీటిపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పర్మిట్, మరియు కాలుష్య నియంత్రణ పత్రాలు ఉండాలినీ కానీ వాటిని కొని విద్య సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. బస్సులో అగ్నిమాపక పరికరం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు (అత్యవసర ద్వారం) సరిగ్గా పని చేసేవిధంగా తక్షణమే జిల్లా అధికారయంత్రగం తనిఖీలు చెప్పాటాలినీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇనపల్లి పవన్ సాయి జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్ నాయకులు కళ్యాణ్ మహేష్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ శిక్షణ పొందిన గ్రేహౌండ్స్‌తో సైబరాబాద్ సీపీ సమావేశం





**సైబరాబాద్ విశాల భారతి:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధుల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన 150 మంది గ్రేహౌండ్స్ పోలీసు సిబ్బందితో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ (ఐపీఎస్) మంగళవారం సీపీ కార్యాలయం ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.వారం రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న సిబ్బందితో సీపీ మాట్లాడుతూ..శిక్షణలో నేర్చుకున్న విషయాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించడం,ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం,ట్రాఫిక్ నియంత్రణలో పాటించాల్సిన విధానాలు, చట్టపరమైన అంశాలపై సీపీ సూచనలు చేశారు. శిక్షణలో ట్రాఫిక్ నిర్వహణ,ట్రాఫిక్ ఇంజనీరింగ్,చట్టపరమైన విషయాలు తదితర అంశాలపై ఇండోర్ అవుట్‌డోర్ తరగతుల ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. హెల్మెట్ ధరణి, లేన్ క్రమశిక్షణ,రాంగ్ సైడ్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాలని, ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని గుర్తు చేశారు. ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం కల్పించాలని ఆదేశించారు.ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో అక్కడ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రి రెడ్డి, సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు,ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీ–ఆస్కి మధ్య అవగాహన ఒప్పందం

**సీనియర్ అధికారులకు జూలైలో శిక్షణ కార్యక్రమాలు**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఏయు ) మరియు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్సిఐ), హైదరాబాద్ మధ్య మంగళవారం ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు ) కుదిరింది. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సమక్షంలో, రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి. విద్యాసాగర్ మరియు ఏఎస్సిఐ రిజిస్ట్రార్ & సెక్రటరీ డాక్టర్ ఓ.పి. సింగ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో మానవ వనరుల శిక్షణ, అభివృద్ధి, యాజమాన్య పద్ధతులు, ఆధునిక పరిపాలన విధానాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి అంశాల్లో సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించారు. ఒప్పందం ప్రకారం, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల అసోసియేట్ డీన్స్, ప్రాంతీయ పరిశోధన కేంద్రాల అసోసియేట్ డైరెక్టర్స్ ఆఫ్ రీసెర్చ్ మరియు ఇతర ఉన్నతాధికారులకు ఏఎస్సిఐ లో జూలై 13 నుంచి 15 వరకు సీనియర్ మేనేజ్‌మెంట్ మరియు ఎగ్జిక్యూటివ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సిఐ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ వి. ఉషారాణి, పిజెటిఏయు పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి, మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్

**నివాళులర్పించిన ఏర్పుల మహేష్. తుప్పత్ ఆనంద్**



**బోడుప్పల్ విశాలభారతి:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా మంగళవారం చెంగిచెర్ల డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ , ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్ , రాష్ట్ర నాయకులు సిలివరు శంకర్. ఉపాధ్యక్షులు గండిపల్లి రాజు ,సెక్రటరీ విజయ రెడ్డి. కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కల్పన గంపకు చైతన్య యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

- **సాంకేతిక పురోగతి సామాజిక అవసరాలకు అనుగుణంగా ఉండాలి**
- **డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తం రెడ్డి**




**మొయినాబాద్, విశాలభారతి:** సాంకేతిక మరియు శాస్త్రీయ పురోగతులు సామాజిక ఆకాంక్షలు, అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా ఉండాలని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తం రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన పరిశోధకురాలు కల్పన గంపకు పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేశారు. ఆమె ఈకామర్స్ డేటా అనాలిసిస్ అండ్ సెక్యూరిటీ ప్లాట్‌ఫార్మ్ ఇన్ ది ఎరా ఆఫ్ బిగ్ డేటా అనే అంశంపై డాక్టర్ వి. మధుకర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు.ఈ సందర్భంగా డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, కంప్యూటర్ సైన్స్ రంగంలోని పరిశోధనలు దేశ, రాష్ట్ర అభివృద్ధికి కీలకమని అన్నారు. బిగ్ డేటా యుగంలో ఈకామర్స్ డేటా విశ్లేషణ, భద్రతా వ్యవస్థలపై నిర్వహించిన ఈ పరిశోధన ప్రస్తుత కాలానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఇటువంటి పరిశోధనలు దేశానికి గర్వకారణంగా నిలవడంతో పాటు భవిష్యత్ సాంకేతిక అభివృద్ధికి బలమైన పునాదులు వేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. సాత్విక రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆచార్య క్రిస్టోఫర్, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఏ. రాజు, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ ఆచార్య ఎస్. కవిత, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య బి. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కంట్రోలర్ డాక్టర్ ఈ. జగదీశ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య ఏ. రమేష్‌బాబు, పరిశోధన పర్యవేక్షకులు డాక్టర్ వి. మధుకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపార్క్ వద్ద ధర్నాకు పిలుపు

- **సర్వే నంబర్ 151లో మంజూరైన ప్లాట్లు అప్పగించాలి**



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో సర్వే నంబర్ 151లో పేదలకు మంజూరైన 60 గజాల ఇంటి స్థలాలను వెంటనే అప్పగించాలని డిమాండ్ చేస్తూ యువజన సంఘాల నాయకులు ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద ఆందోళనకు పిలుపునిచ్చారు. యువజన సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 2007 సంవత్సరంలో సర్వే నంబర్ 151లో 290 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 60 చదరపు గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేశారు. అయితే స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు వెళ్లిన సమయంలో సర్వే నంబర్ 14లో రహదారి హక్కు ఉందంటూ కేసు దాఖలు కావడంతో భూవివాదం నెలకొంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు హామీలు ఇచ్చి, శిలాఫలకాలు ఏర్పాటు చేసినప్పటికీ స్థలాల సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో యువజన సంఘాలు కలిసికట్టుగా పోరాటం చేపట్టి తమ హక్కులను సాధించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీద శ్రీను, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షుడు కరీమ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు మాట్లాడుతూ, 60 గజాల స్థలాల కోసం చివరి వరకు పోరాటం చేస్తామని అన్నారు. అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని పేర్కొన్నారు. సర్వే నంబర్ 151లో పట్టాలు పొందిన లబ్ధిదారులు, హిమాయత్‌నగర్ ప్రజలు పెద్ద సంఖ్యలో ఇంద్రపార్క్ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## అంగన్‌వాడీలకు గ్యాస్ స్టవ్‌ల పంపిణీ

- **బిఎల్ వై ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**శేరిలింగంపల్లి విశాల భారతి :** హఫీజ్‌పేట్ డివిజన్ హఫీస్‌పేట్ పరిధిలోని 6 అంగన్‌వాడీ కేంద్రాలకు బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై స్టవ్‌లను అందజేశారు.చిన్నారుల ఆరోగ్యం, సిబ్బంది సౌకర్యాల కోసం మౌలిక వసతులు కల్పించడం అందరి బాధ్యత అని అనూష మహేష్ యాదవ్ తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మనోజ్ యాదవ్, అఖిల్, సురేఖ, లక్ష్మణ్, నరేష్, టీచర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతు భూములపై ఉన్న నిషేధం ఎత్తివేయాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి**



**అశ్వాపురం, విశాలభారతి :** మండలంలోని నెల్లిపాక రెవిన్యూ లో గల సర్వే నంబర్ 190, 190/450, 433,997 నిషేధంలో పెట్టిన రైతుల భూములను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని నీళ్లు గా కలెక్టర్లు ఈ భూములను ప్రోహిబిషన్లో పెట్టడం ద్వారా రైతులు తీవ్రమైన ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూములకు సంబంధించి రైతులకు వివిధ రకాల పట్టాలు ఉండి కూడా అవసరాలకు వాటిని క్రయ, విక్రయాలు జరుపుకోవాడానికి ఈ నిషేధం అడ్డం రావడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవిన్యూ అధికారులు స్పందించి సమస్యను త్వరతిగతిన పరిష్క రించి రైతులకు మేలు చేయాలని ఆయన కోరారు.

## సరైన విత్తనం – సమృద్ధి పంటకు పునాది

- రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు
- అధిక దిగుబడులే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విత్తన మేళా
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**విశాలభారతి , కరకగూడెం:** మండలం బట్టుపల్లి గ్రామపంచాయ తీ పరిధిలోని రైతు వేదికలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ.పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన విత్తన మేళా కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మరియు రేగళ్ల సర్పంచ్ బాడిష పార్వతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించి పంటల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికా రులు అందిస్తున్న సాంకేతిక సలహాలను పాటిస్తూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిం చాలని కోరారు. అనంతరం విత్తన మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి వివిధ రకాల విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, బట్టుపల్లి ఉప సర్పంచ్ ఇర్రి వెంకన్న ,మాజీ రేగళ్ల ఉప సర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ , ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ మణుగూరుకు సంఘీభావం తెలిపిన కుర్రి రాజేశ్వరరావు

**మణుగూరు బొగ్గు గనులను ప్రైవేటీకరించొద్దని డిమాండ్**




**మణుగూరు, విశాల భారతి :** సేవ్ మణుగూరు ఉద్యమం ఆధ్వర్యంలో కొనసా గుతున్న నిరాహార దీక్షల శిబిరాన్ని సింగరేణి మాజీ విశ్రాంత ఉద్యోగి, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ నాయకుడు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కురి రాజేశ్వరరావు మంగళవారం సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు ప్రకటించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర కలిగి అపారమైన బొగ్గు నిల్వలతో దేశానికి సేవలందిస్తున్న మణుగూరు ప్రాంతం నేడు కేంద్ర, రాష్ట్ర రాజకీయాలకు బలిపశువుగా మారడం దురదృష్టకరమన్నారు. జాతీయ బొగ్గు గనుల వేలం ప్రక్రియలో భాగంగా మణుగూరు పీకే ఓసీ, సైడ్ డీపి ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. వన్ ఆఫ్ 70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు సంస్థలకు గనులను అప్పగించే అవకాశం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన సమయంలో తెలంగాణ బొగ్గు గనులు, ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదని నిజాం ప్రభుత్వం సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను కోరిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణి కాలరీస్ తెలంగాణ ప్రజల ఆస్తి అని, వేలాది మంది కార్మికుల త్యాగాలు, పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితంగా ప్రజా రంగ సంస్థగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సింగరేణి వెన్నెముకలాంటిదని, దీనిపై సర్వహక్కులు రాష్ట్ర ప్రభుత్వానికే ఉన్నాయని అన్నారు. మణుగూరు ప్రాంత బొగ్గు గనులను ప్రైవేటీ కరించే ప్రయత్నాలను ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవ్ మణుగూరు ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విత్తన మేళా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్



**పాల్వంచ విశాలభారతి:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండలం జగన్నాధపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించా రు. అనంతరం మేళాలో ఏర్పాటు చేసిన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, విత్తనాల ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి వాటి ప్రామాణికతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు కూడా అందుబా టులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.జిల్లాలోని 43 రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహిస్తున్నా మని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. యూరియా బుకింగ్‌ను కూడా యాప్ ద్వారా నిర్వహిస్తున్నామని, రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్, విత్తన మేలపై రైతులలో అవగాహన కలిగించాలని వ్యవసాయ శాఖ అధికారులని ఆదేశించారు.నకిలీ విత్తనాల విక్రయం, విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుక్ చేసుకున్న రైతులకు కలెక్టర్ చేతులమీదుగా విత్తనాలు, యూరియా అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సొసైటీ ఛైర్మెన్ కొత్వాల శ్రీని వాస్, తాసిల్దార్ ధారా ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో నింగినంటేలా నిర్మాణాలు

- జోనల్ కమిషనర్ గా ఐఏఎస్ ఉన్నా చర్యలు మాత్రం సున్న
- మమ్మల్ని ఎవరు ఆపేదంటూ రెచ్చిపోతున్న చైన్ మెన్, ఔట్సోర్సింగ్ సిబ్బంది

**సైబరాబాద్ - విశాల భారతి**

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ డివిజన్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. ఆకాశాన్ని తాకేలా బహుళ అంతస్తుల భవనాలు, సెల్లార్లు, పెంట్‌హౌసులు,అనుమతులు లేకుండా వి చ్చలవిడిగా వెలుస్తున్నా, అక్రమ నిర్మాణాలపై కనీసం సమీక్ష, సమావేశాలు నిర్వహించి, అక్రమంగా నిర్మి స్తున్న నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చిన దాఖలాలే లేకపోవడం విడ్డూరం.

**జోనల్ లో ఐఏఎస్ స్థాయి అధికారి ఉన్న చర్యలు మాత్రం సున్నా...**

జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించినా కొండాపూర్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు మాత్రం నిల్. గతంలోనూ కొందరు ఐఏఎస్ అధికారులుగా ఇక్కడ విధులు నిర్వ హిస్తున్నప్పుడు ఇలాంటి పరిస్థితులు లేవని తాజాగా జోనల్ కమిషనర్ గా ప్రస్తుత ఐఏఎస్ఐ అధికారి విధుల్లో ఉన్న ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపో వడం శోచనీయమని స్థానికులు, ప్రజా సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికా రుల కళ్లెదుటే నిబంధనలు గాలికొదిలేసి నిర్మాణాలు జరుగుతున్నా అధికారుల మౌనరాగం పై పలువురు పెదవి విరుస్తున్నారు.

**ఏసీపీ లేని లోటు... ఔట్‌సోర్సింగ్ హవా...**

అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ ఆరోగ్యరీత్యా సెలవులపై వెళ్లిపోవడం, ఇటీవల సిఎంసి కమిషనర్ మరో అధికారిణి ని ఏసీపీగా నియమించినా ఆమె ఇంకా విధుల్లో చేరి ఫీల్డ్‌లో తిరగకపోవడంతో కొం డాపూర్‌లో అధికార శూన్యం నెలకొంది. ఈ లోటును ఆసరాగా చేసుకుని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, చైన్ మెన్లు కలిసి డివిజన్ పరిధిలో అందిన కాడికి దండుకుంటున్నా రని సర్కిల్ సిబ్బందే చర్చించుకుంటున్నారు. "మాకేం తెలియదు" అన్నట్టుగా వ్యవహరిస్తూ, అక్రమ కట్టడాల కు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. టీపీఎస్, చైన్ మెన్ అనుమతి ఉంటే చాలు, అధికారిక పర్మిషన్లతో పనేలేదన్నట్టుగా బిల్డర్లు రెచ్చిపోతున్నారు.



కొండాపూర్ శ్రీరామ్ నగర్ బి బ్లాక్‌లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం




రాఘవేంద్ర కాలనీ హై టెన్షన్ రోడ్డులో అనుమతులకు మించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

**"మమ్మల్ని ఎవరు ఆపేది...?"**

"మమ్మల్ని ఎవరు ఆపేది?" అంటూ ఐఏఎస్ స్థాయి అధికారులకే సవాల్ విసురుతున్నారనే గుసగుసలు సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. టౌన్ ప్లానింగ్, ఇతర సెక్షన్లు ఒకరితో ఒకరు అవినీతిలో పోటీపడ్డ టౌన్ ప్లానింగ్ దే పైచేయి అని టాక్.పట్టణ ప్రణాళిక విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయకపోతే పరిస్థితి మరింత తీవ్రంగా తయారయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు స్థానికులు. ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ అక్రమ కట్టడాల వల్ల ప్రభు త్వానికి రావాల్సిన పన్నులు, ఫీజులు, టౌన్ ప్లానింగ్ చైన్ మెన్,అవుట్సోర్సింగ్ సిబ్బంది జేబుల్లోకి వెళ్లడం తో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. ఇలా అందిన కాడికి దండుకుంటూ భారీగానే వెనకేసుకున్న ట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వెలువెత్తుతున్న పరిస్థితి సర్కిల్లో చర్చనీయాంశంగా మారింది .అక్రమ నిర్మా ణాలపై వెంటనే ఉక్కుపాదం మోపాలని, "మమ్మల్ని ఎవరు ఆపేది?" అని సవాల్ చేస్తున్న చైన్ మెన్, ఔట్‌సో ర్సింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం.. కుంగిన సిసి రోడ్డు





**అశ్వాపురం, విశాలభారతి :** మండల కేంద్రంలో ని అంబేద్కర్ నగర్ గ్రామానికి వెళ్లే వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ఆలయ సమీపంలో మూల మలుపు వద్ద సిసి రోడ్డు ఓ పక్కన పలకడంతో పాటు కృంగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ వర్షా కాలంలో వరద నీళ్లు వెళ్లేందుకు కల్వర్టు నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రతి ఏటా వాగును తలపించేలా రహ దారిపై నీళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. చిన్న తూర వేసి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన భారీ వర్షాలు పడినప్పుడు అశ్వాపురం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి దగ్గర నుండి సమీప పొలాల నుండి వచ్చే వరద నీరు పెద్ద ఎత్తున రావడంతో ఈ తూరలోంచి నీళ్లు వెళ్ళలేక పోటుతన్ని తహసిల్దార్ కార్యాలయాని కి వెళ్లే రహదారి కూడా జలమయంగా మారుతోంది. ఇక్కడ నెలకొని ఉన్న సమస్యను గత కొన్నేళ్లుగా అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కి, అధికా రులకు స్థానికులు వివరిస్తున్నప్పటికీ వారు పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. వర్షాకాలంలో తుపానులు సంభవి స్తున్న సమయంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపాన ఇలాంటి పరిస్థితి నెలకొని ఉంటే ఇక మారుమూల ప్రాంతాలలో ఉన్న రోడ్ల పరి స్థితి ఏంటని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**రైస్ మిల్లుకు వెళ్లే దారికి కల్వర్టు నిర్మాణం చేసిన సర్పంచ్**

అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గతంలో పనిచేసిన బానోత్ శారద, పంచాయతీ అధికారులు అవసరం లేని చోట కూడా అనేక కల్వ ర్టుల నిర్మాణాలు చేశారు. ఉదాహరణకు వాణిజ్య రైస్ మిల్లులకు రహదారులు, కల్వర్టులు ఆ మిల్లులో యజమానులే నిర్మాణం చేప కోవాల్సి ఉంది. ఈ వి షయాన్ని మరిచిన నాటి గ్రామపంచాయతీ సర్పంచ్ లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి మార్కెట్ సమీపంలో గల రైస్ మిల్లు లోనికి భారీ వాహనాలు వెళ్లేందుకు పక్కా కల్వర్టును నిర్మాణం చేపట్టారు. ఇది తప్పని తెలిసి కూడా ప్రజాధనాన్ని ఖర్చు చేసి కల్వర్టు నిర్మాణం చేసిన పంచాయతీ అధికారులకు ప్రజా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లకు సమస్యలు ఏర్పడితే ఎందుకు అక్కడ కల్వర్టు నిర్మాణం చేయలే దని ఆ ప్రాంత ప్రజలు అడుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని వీరబ్రహ్మేంద్రస్వామి గుడికి వెళ్లే మార్గం మూలమలుపు వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్ర మాదాలు జరగకుండా వర్షపు నీరు రోడ్డుపై పెద్ద ఎత్తున నిలవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ రంగ ప్రవేటీకరణను ఐక్య ఉద్యమాలతో అడ్డుకోవాలి

**జేఏసీ ఆందోళనలో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు ఎంఏ వజీద్**





**మణుగూరు, విశాల భారతి :** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణను ఐక్య ఉద్యమాలతో అడ్డుకోవాలని (టిజిపిఈ) తెలంగాణ పవర్ ఎంప్లా యిస్ జేఏసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్య క్షులు కార్మిక సంఘం (1535) రాష్ట్ర అధ్యక్షులు ఉద్యోగులకు పిలుపుని చ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ ఎదుట ఉద్యోగస్తులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎంఏ వజీద్ ప్రసంగిస్తూ బి టి పి ఎస్ కోల్ ప్లాంట్ , యాష్ ప్లాంట్ ను ప్రైవేటీకరించే ప్రతిపాదనను నిరసిస్తూ టీజీపీఈ, జేఏసీ, టి ఈ) తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఈసీల సంయుక్త ఆధ్వర్యంలో కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కర్మాగారంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన గేటు వరకు సుమారు గంట పాటు జరిగింది. ర్యాలీలో బ్యానర్లు పట్టుకొని అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉద్యోగులంతా ఆందోళన చేస్తున్న యాజమాన్యం కనీస స్పందించడం లేదని ఆయన విమర్శించారు. బి టి పి ఎస్ లో కోల్ ప్లాంట్ గ్యాస్ ప్లాంట్ ను ప్రైవేట్ కాంట్రాక్టులకు అప్పచెప్పే టెండర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జన్కోలోని బి టి పి ఎస్ నే కాకుండా ఇతర విద్యుత్ కేం ద్రాలను కూడా పాక్షికంగా ప్రైవేటీకరించే ముప్పు ఉందని ఆయన ఆరోపించారు. అనంతరం టీజీపీఈ జేఏసీ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, టీఈఈ జేఏసీ కన్వీనర్ చందులు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సెంట్రల్ జేఏసీ కమిటీలు ఇచ్చే ఆదేశాలతో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో బిటీపీఎస్ సెంట్రల్ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తులో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజిపిఈ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ బి రవి ప్రసాద్, టీఎస్ ఈఏ ఈఏ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మహేష్, టి ఈ ఏ ఈ తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు రమేష్, కార్మిక సంఘం రీజనల్ అధ్యక్షులు వి ప్రసాద్, కార్మిక సంఘం అధ్యక్షులు బి.సత్యనారాయణ, కార్మిక సంఘం మూడు ప్రధాన కార్యదర్శి పి సాంబ, ఏఐటీయూసీ నాయకులు టీ శోభన్, క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ సిద్దుల హుస్సేన్, బీసీ అసోసియేషన్ నాయకులు కృష్ణకాంత్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ సోదాలు

- కంచి కేఫ్, కోడికూర చిట్టిగారే రెస్టారెంట్లకు నోటీసులు
- ఫంగస్ పట్టిన కూరగాయలు, ఈగలు, బొద్దింకల స్వైర విహారం
- వాటర్ టెస్ట్ రిపోర్టులు లేవు
- మెడికల్ ఫిట్‌నెస్ కూడా లేదు, హైజిన్‌కు తిలోదకాలు

**సైబరాబాద్ - విశాల భారతి**








ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న రెస్టారెం ట్లపై సైబరాబాద్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపింది. సోమవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీ ల్లో శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడ, నల్లగండ్ల ప్రాంతాల్లోని రెండు పేరున్న రెస్టారెంట్ల అసలు రంగు బయటపడింది. పరిశుభ్రత నిబంధన లను గాలికొదిలేసిన కంచి కేఫ్, కోడికూర చిట్టిగారే రెస్టారెంట్లకు ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన నోటీసులు జారీ చేశారు.

**కంచి కేఫ్‌లో దారుణాలు...**

తనిఖీ బృందం పుప్పాలగూడలోని కంచి కేఫ్‌లో అడుగుపెట్టగానే తీవ్రమైన దుర్వాసన వారిని స్వా గతించింది. ఫ్రిజ్‌లో భద్రపరిచిన కాలీఫ్లవర్‌కు ఫంగస్ పట్టి ఉండడం, వంటగదిలో ఈగలు ము సురుకోవడం, బొద్దింకలు స్వేచ్ఛగా తిరుగుతుండ డం అధికారులను విస్తుపోయేలా చేశాయి. వంట సామాగ్రి, పాత్రలు, స్టవ్‌లు అన్నీ ధూళి, నూనె మరకలతో నిండి ఉన్నాయి. ఇంతకంటే దారుణం ఏమిటంటే, తాగునీటి నాణ్యత పరీక్షల రికార్డులు, పెస్ట్ కంట్రోల్ నిర్వహించినట్లు సర్టిఫికెట్లు, సిబ్బంది మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఒక్కటి కూడా రెస్టారెం ట్ యాజమాన్యం చూపించలేకపోయింది. FSSAI నిబంధనల ప్రకారం తప్పనిసరి అయిన ఈ రికార్డులు లేకుండా వేలాది మందికి ఆహారం సరఫరా చేస్తున్న తీరుపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చిట్టిగారేలో లేబుల్ లేని మాంసం..**

ఇదే తరహాలో నల్లగండ్లలోని కోడికూర చిట్టిగారే రెస్టారెంట్‌లోనూ భారీ లోపాలు తేలాయి. ఫోటోల్లో కనిపిస్తున్నట్టు లేబుల్స్, ఎక్స్‌పైరీ తేదీలు, మూలం వివరాలు లేని మాంసం ప్యాకెట్లను ఫ్రీజర్‌లో నిల్వ చేసి ఉంచారు. వాటిని అధికారులు వెంటనే స్వాధీనం చేసుకున్నారు. వంటగది పరిస్థితి మరీ దయనీయం గా ఉంది. నేలంతా చెత్త, ఆహార పదార్థాల ముక్కలతో నిండి ఉండగా, సిబ్బంది మాత్రం తుడవడంలో నిమ గ్నమై ఉన్నారు. కిచెన్ పరిశుభ్రత పాటించకపోవడం, ఫుడ్ లేబులింగ్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి గణనీయమైన లోపాలను అధికారులు గుర్తించి రికార్డ్ చేశారు. బయట బోర్డు మాత్రం "సౌత్ ఇండియన్ కిచెన్" అని మెరుస్తోంది తప్ప, లోపల మాత్రం అపరి శుభ్రత రాజ్యమేలుతోంది.

**నోటీసులు జారీ తక్షణ చర్యలకు ఆదేశం..**

ఈ రెండు రెస్టారెంట్లలో కనిపించిన లోపాలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించేవని ఫుడ్ సేఫ్టీ అధికారులు పేర్కొన్నారు. ఇరు రెస్టారెంట్ల యజమా నులకు నోటీసులు ఇచ్చి, గుర్తించిన అన్ని లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో లైసెన్స్ రద్దుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తా మని అధికారులు స్పష్టం చేశారు. హైజిన్ రేటింగ్, ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్ నంబర్, కిచెన్ పరిశుభ్రతను పరిశీలించిన తర్వాతే ఆహారం కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు.

# మెట్రో పేరిట రేవంత్-కిషన్ రెడ్డి కుట్ర

- మెట్రో పేరిట రేవంత్-కిషన్ రెడ్డి కుట్ర
- 30 వేల కోట్ల ఆస్తుల కోసమే డ్రామా
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

**సైబరాబాద్ - విశాల భారతి**

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును రాజకీయ అస్త్రంగా వాడుకుంటూ, 30 వేల కోట్ల రూపాయల ప్రజా ఆస్తులను కాజేసేందుకు కాంగ్రెస్‌బీజేపీ నేతలు కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు తీవ్రంగా మండిపడ్డారు.మంగళ వారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. సీఎం ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కలిసి ప్ర జలను మభ్యపెట్టేందుకు మెట్రో పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

**ఆస్తులే టార్గెట్...**

హైదరాబాద్ మెట్రో రైల్ పరిధిలో ఉన్న భూములు, డిపోలు, స్టేషన్లు కలిపి 30 వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయని కేటీఆర్ గుర్తు చేశారు. వీటిని తన కుటుంబ సభ్యులకు, అన్నదమ్ములకు, అను చరులకు అప్పగించేందుకు రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ రచిస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజల సొమ్ముతో చేసే భారీ కుంభకోణమేనని విమర్శించారు.

**ఎల్ అండ్ టీ ని వెళ్లగొట్టిన రహస్యం..**

మెట్రో నిర్మాణంలో 90 శాతం పనులు పూర్తి చేసిన ఎల్ అండ్ టీ మెట్రో రైల్ సంస్థ అధికారులపై రేవంత్ ప్రభుత్వం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు దిగిందన్నా రు. వారిని వేధించి, బెదిరించి రాష్ట్రం నుంచి తరిమే శారని ఆరోపించారు. ఎల్ అండ్ టి వద్ద ఉన్న 14 వేల కోట్ల రూపాయల రుణ బాధ్యతను ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై రుద్దేందుకు ఈ కుట్ర తెరపైకి వచ్చిందని మండిపడ్డారు.

**విస్తరణ ఎవరు అడ్డుకున్నారు..?**

హైదరాబాద్ మెట్రో పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు అనుమతి ఇవ్వలేదని కేటీఆర్ నిలదీశా రు. పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఆ ఫైళ్లపై సంతకం పెట్టకుండా నిలిపివేశారని ఆరో పించారు.మరోవైపు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్ ప్రాజెక్టును రద్దు చేసి, హైదరాబాద్ భవిష్యత్తుకు గండి కొట్టా రని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒకరినొకరు రక్షించుకుంటూ, ప్రజల దృష్టిని పక్కదారి పట్టి స్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి పాలనకు తుగ్లక్, హిట్లర్ విధానాలే ఆదర్శంగా నిలుస్తున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజల ఆస్తులను దోచుకుని, అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటున్న వారిని ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేసిన రేవంత్ రెడ్డిని, మెట్రో విస్తరణ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వని కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరచిపోరని స్పష్టం చేశారు.మెట్రో ఆస్తుల పరిరక్షణ, విస్తరణ కోసం బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలతో కలిసి ఉద్యమించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## శాస్త్రీయ పరిశోధన ఫలితాలు రైతుల చెంతకు చేరాలి

**విశాల భారతి, గజ్వేల్**

శాస్త్రీయ పరిశోధన ఫలాలు రైతులకు చెంతకు చేరాల్సిన అవసరం ఉందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. ములుగు లోని పరిపా లనా భవనంలో 12వ రాష్ట్ర స్థాయి సాంకేతిక కార్యక్రమాన్ని రాజిరెడ్డి ప్రారంభించి ప్రసంగించా రు. ఈనెల 23 నుండి 25 వరకు మూడు రోజుల పాటు ఈ సాంకేతిక సదస్సు నిరంతరాయంగా కొనసాగుతుందని చెప్పారు. శాస్త్రవేత్తలు ప్రయో గశాలల్లో చేసే పరిశోధనల ఫలితాలు ఆలస్యం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో ఉద్యాన రైతులకు చేరాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని (ఐటీ), ఆధునిక కృత్రిమ మేధస్సును (ఏఐ) వినియోగించుకుంటూ శాస్త్రవేత్తల సలహా లను సకాలంలో అందుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని కూర గాయలు, పూలు, పండ్ల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ (ఆహార శుద్ధి) రంగంలో పరిశోధనలు ముమ్మరం చేయాలని, దీనివల్ల కోత అనంతర నష్టాలను నివా రించవచ్చని శాస్త్రవేత్తలకు దిశా నిర్దేశం చేశారు. ఉద్యాన రైతులు ఆహార శుద్ధి పరిశ్రమల వైపు మొగ్గు చూపాలని, త్వరలోనే సరికొత్త సాంకేతిక సలహాలను రైతులకు అందుబాటులోకి తెస్తామ ని ఆయన ప్రకటించారు. అనంతరం నిపుణులు డాక్టర్ ఐ. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మిర్చి, పసుపు వంటి సుగంధ ద్రవ్యాల పంటలపై శాస్త్రవేత్తలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.



# అసలు నిజమేమిటో?

నటి త్రిష మరోమారు వార్తల్లో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.. తన సహచర నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో ఆమె రిలేషన్‌పై గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తూనే ఉన్నాయి. వాటికి తగ్గట్టుగానే త్రిష ప్రవర్తన కూడా ఉండేది. అయితే.. తాజాగా త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ని అన్‌ఫాలో చేసిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు విజయ్‌ని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవ్వడంలేదని, అసలు ఫాలో అయితే కదా అన్‌ఫాలో చేసేది? అంటూ మరికొందరు నెటిజన్లు పైవార్తను ఖండిస్తూ కౌంటర్ పోస్టులు పెడుతున్నారు. ఇదిలావుంటే.. ఈ నెల 22న విజయ్ పుట్టినరోజు జరుపుకున్నారు. తమిళనాట సినీ, రాజకీయ ప్రముఖులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపారు. కానీ త్రిష మాత్రం ఈసారి మౌనంగా ఉన్నది. ప్రతి ఏడాది విజయ్ పుట్టిన రోజున తప్పకుండా శుభాకాంక్షలు తెలిపే త్రిష ఈ ఏడాది మౌనంగా ఉండటం, ఇన్‌స్టాలో ప్రతి పుట్టిన రోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను పంచుకునే త్రిష ఈసారి అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం.. ఈ కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారనే ప్రచారం తమిళనాట వినిపిస్తున్నది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ కొందరు నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గు తేలాలంటే, త్రిషనే ఈ విషయంపై స్పందించాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.